మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 3 - ఆగస్టు - 2025 : పేజీలు 12

## అహుడా లేఔట్లను తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ



**కూడేరు ఆగస్టు 2 (మనంన్యూస్)**

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన రోడ్డు అటువైపు ఇటువైపు అహుడా లేఔట్‌ను బ్రాహ్మణపల్లి గ్రామం వద్దనున్న అహుడా లేఔట్ ను శనివారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా

మిగతా 2లో

## ఒక రైతు బిడ్డగా సీఎం చంద్రబాబు

# రైతాంగాన్ని ఆదుకుంటున్నారు

- రాప్తాడుకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 52వేల రైతుకుటుంబాలకు, 36కోట్లు సాయం
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఇతర అధికారులు
- పేరూరు జలాశయంకు నీరందించడమే లక్ష్యమన్న సునీత



మిగతా 2లో

**అనంతపురం ఆగస్టు 2 మనంన్యూస్ :**

ఇంకా కొంత మందికి ఈ పథకం రాకపోతే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కొన్ని సాంకేతిక కారణాలతో జరిగి ఉంటుందని దీనిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. 2014కు ముందు రాప్తాడు నియోజకవర్గం ఒక ఏడారిని తలపించే విధంగా ఉండేద న్నారు. ఇక్కడ నీరు లేక పంటలు పండక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారన్నారు. కానీ హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం

ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025-2026 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ధర్మవరం ఆర్డీఓ మహేష్, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52వేల రైతుకుటుంబాలకు, 37కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు 7 వేల రూపాయలు అందించారన్నారు. రెండవ విడుత 7 వేలు, 3వ విడుత 6 వేలు రైతులకు అందుతుందన్నారు.



## బ్యాంకుల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

- బ్యాంకు సమీపంలో చుట్టూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలి
- బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి ఆగస్టు 02 మనం న్యూస్ :** బ్యాంకుల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి విరత్న ఐపీఎస్ సూచించారు. బ్యాంకుల వద్ద భద్రత ప్రమాణాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంక్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలలో మరియు జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియ జేసూ అలాంటిసంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలుకనిపించేలా సి సి టీవీ కెమెరాలను అమర్చడమే కాకుండా ఏటియంల వద్ద24/7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక హెచ్డీ కెమెరాలను అమర్చాలని ,వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్‌లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు చేపట్టాల న్నారు. అత్యవసర కాల్స్ నెంబర్లు

మిగతా 2లో




## నిజమైన రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే

### రైతులకు అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ డబ్బులు జమ

**హిందూపురం ఆగస్టు 02 (మనంన్యూస్) :** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కుటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లోని మరో సంక్షేమ పథకం అమలు చేస్తున్నదని రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షలకు పైగా రైతులకు రూ.20 వేలు వారి ఖాతాలో జమ అవుతుందని రైతు సంక్షేమంకోసంపాటుపడే నిజ మైన రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఎంపీ పార్థసారథి పేర్కొన్నారు. శాసనసభ్యులు నందమూరిబాలకృష్ణఆదేశాల మేరకు

మిగతా 2లో






## మూడు రోజుల కిందటే హెచ్చరించిన 'మనం'

- సెంట్రల్ యూనివర్సిటీ తరహా అన్ని కళాశాలలు పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్‌కు దారి తీసే ప్రమాదం
- అపరిశుభ్రత ప్రాంతాల్లో నాణ్యత లేని చికెన్‌పై ప్రత్యేక కథనం మిగతా 2లో
- కాలేజీలు, పాఠశాలల హాస్టళ్లకు నాణ్యతలేని కలుషిత సరుకులు సరఫరా
- చికెన్ సెంటర్లపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ




**అనంతపురం ఆగస్టు 2 మనంన్యూస్ :**

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలోవిద్యార్థినులు అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలైన ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. వాతావరణ మార్పులు కారణంగా విద్యార్థినులు గురయ్యారని

# అహుడా లేఔట్లను తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అహుడా లేఔట్ లలో మౌలిక సదుపాయాల కల్పన గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కూడేరుమండల కేంద్రంలోని అహుడా లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు పూర్తి చేయాలని, లేఔట్ వద్ద ఇది అహుడా లేఔట్ అన్న శాశ్వత హోర్డింగ్ ను ఏర్పాటు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ మండల అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అహుడా లేఔట్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, మండల ఇన్చార్జ్ తహసీల్దార్ మహబూబ్ భాష, అహుడ ఈఈ దుష్యంత్, డిఈ రేవంత్, రీసర్వే డిటీ ప్రసాద్, వీఆర్వో రమేష్, కుళ్లాయి స్వామి రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే

అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి అధ్యక్షతన శనివారం స్థానిక మార్కెట్ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పార్థసారథి, మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు ఆనంద్ పరిమళ మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, నాగరాజు,అంజినప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలతో పాటు కేవలం రూ.13000 లు మాత్రమే ఇచ్చారని దాన్ని కూడా అనేక ఆంక్షలు విధించి చాలామంది రైతులకు పథకం అమలు కాకుండా చేసిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలతో పాటు రూ.14 వేల రూపాయలు కలిపి 20 వేల రూపాయలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతుల ఖాతాలోకి అవుతుందని తెలిపారు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు 14కోట్ల 80 లక్షల 13 వేల రూపాయలు దాకా లబ్ధి పొందడం జరుగుతుందన్నారు.ఇంకా రైతుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని 90 శాతం సబ్సిడీతో బిందుసైద్యం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పంటల పైన అవగాహన కల్పిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం అనంతరం దర్శిలో కార్యక్రమం ప్రారంభం కాగానే నాయకులు మెగా చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటేష్ ,మండల కన్వీనర్లు రాము,వెంకటాపురం అభి, అవగంటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శిలు రామాంజనమ్మ, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, కౌన్సిలర్లు రాఘవేంద్ర అయుబ్ ,దుర్గా నవీన్, అంజలి రెడ్డి ,నాయకులు రంగారెడ్డి జయప్ప దేమ కైతేపల్లి అంజినప్ప అమర్నాథ్ భాస్కర్, సింగల్ విండో అధ్యక్షరాలు ఆర్.చెన్నమ్మ, ఆదినారాయణ, రామకృష్ణారెడ్డి, బాబా, తదితరులు పెద్ద సంఖ్యల రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ

**పామిడి ఆగస్టు 2 మనం న్యూస్ :** మండల తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమును ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో పామిడి మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. తల్లిపాలు తోపడం వలన బిడ్డ తల్లిమధ్య ఎంతో అన్యోన్యత ఆప్యాయత పెరగడమే కాక వారి శరీర ఎదుగుదలకు ఎంతో ఉపయోగ పడు తుందని, తెలిపారు. కిషోరీ బాలికల సమావేశం నిర్వహించి బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, అంగన్వాడి కార్యకర్తలు సుంకమ్మ మరియు శర్మశ్ బీ ,ఆశవర్కర్అంగన్వాడి హెల్పర్ గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొనడం జరిగినది.తల్లిపాలవారోత్సవాలు : పామిడి మండలం పీ కొండాపురం గ్రామంలో సిడిపిఓ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ తల్లిపాలవారోత్సవం నిర్వహించడం జరిగినది మురుపాల యొక్క ప్రాముఖ్యత వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లులకు తెలియజేయడం జరిగినది



# మూడు రోజుల కిందటే హెచ్చరించిన 'మనం'

**నిర్లక్ష్యం వహిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ సిబ్బంది : పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్**



యూనివర్సిటీ సిబ్బంది అంటుండగా, కలుషిత నీరు ఆహారంతోనే యూనివర్సిటీ విద్యార్థులంతా వాంతులు విరోచనాలకు గురయ్యారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మూడు రోజుల కిందటే యూనివర్సిటీలు, కాలేజీలు, పాఠశాలలకు సరఫరా అవుతున్న చికెన్ అపరిశుభ్రంగా ఉంటుందని 'మనం' ప్రముఖంగా ప్రచురించింది. వీటికి సరఫరా అవుతున్న చికెన్ మొత్తం నాణ్యత లేనిదిగా వ్యాధులు సోకిన కొలది సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు విద్యాసంస్థల యాజమాన్యాలు నన్నెతలేని సరుకులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు విద్యార్థులకు అందిస్తుండడంతో నిత్యం ఏదో ఒకచోట విద్యార్థులు అస్వస్థతకు గురవుతూనే ఉన్నారు. అధికారులు చికెన్, సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చికెన్ సెంటర్లకు బ్రాయిలర్ కోళ్లను రవాణా చేస్తున్న వాహనాలను తనిఖీ చేస్తే చనిపోయిన కోళ్ల బాగోతం బయటపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నగురైనసెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను పిడిఎస్యు విద్యార్థి సంఘం పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్ పాల్గొని ఈ విషయంపై డాక్టర్ని సంప్రదించగా అందరికీ ఒకే రకమైన లక్షణాలు లేవని ఇది కేవలం వాటర్ సమస్య వల్లే జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. 50 మందికి పైగా విద్యార్థులు అస్వస్థకు గురికావడం జరిగిందనిపిడిఎస్యువిద్యార్థిసంఘం నాయకులకు తెలిపారు. ఈ విద్యార్థులందరూ ముందుగా సర్వజన ఆసుపత్రికి వెళ్లడం జరిగింది ఆ తర్వాత కొంతమంది కేర్ అండ్ క్యూర్ హాస్పి టల్లో వచ్చి అడ్మిట్ కావడం జరిగిందన్నారు. అందులో కొంతమంది విద్యార్థులు డిశ్చార్జ్ అయ్యి వెళ్లడం జరిగింది, కొంతమంది విద్యా ర్థులు కేర్ క్యూర్ హాస్పిటల్లోట్రీట్మెంట్తీసుకుంటున్నారు. ఇంత మందివిద్యార్థులుహాస్పిటల్ నందు ఉన్న సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన యాజమాన్యం ఎవరు లేకపోవ డంతో తోటి స్నేహితులు వారికి సహాయ పడుతు న్నారు. దీనిపై విసి, ప్రభుత్వం వెంటనేస్పందించిఇలాంటి సమస్యలు తలెత్తకుండా విద్యార్థులకుహాస్టల్ నందు కళాశాల నందు సరైన సదుపాయాలనుకల్పించివిద్యార్థులను అనారోగ్యాల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఒక రైతు బిడ్డగా సీఎం చంద్రబాబు రైతాంగాన్ని ఆదుకుంటున్నారు

చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. కానీ హంద్రీనీవా ప్రాజెక్టు వలన రామగిరి ప్రాంతానికి పెద్దగా ఉపయోగం లేదని.. అందుకే పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో 803కోట్ల అంచనాలతో, 565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాపై నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని.. అది కూడా త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డ్రిప్ సబ్సిడీతో ఒకసారి మంజూరైతే 7సంవత్సరాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదని.. ఆ పరిమితి 3లేక 4సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 200 మంజూరు చేయాలని, రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు వర్తించకచాలామందిఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

**చంద్రబాబు చిత్రపటానికి నవ ధాన్యాలతో అభిషేకం.. గోరు చిక్కుడు పరిశ్రమ స్థలం పరిశీలన**

రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో కనగానపల్లిలో ఒక రైతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాల్ని పరిశీలించారు. మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో 5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా.. ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ, మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.



# బ్యాంకుల వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాలన్నారు. నేర నియంత్రణ లక్ష్యంగా పోలీసు అధికారులు సిబ్బంది ఏటీఎం బ్యాంకులను సందర్శించి తనిఖీలతో పాటు గస్తీలు ముమ్మరం చేయాలని, బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసే విధంగా ఉండాలన్నారు మీ బ్యాంక్ నందు అత్యవసర ఫోన్ కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్ కు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా బ్యాంకులో ప్రదర్శించాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు,సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సెక్యూరిటీ మరియు ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో బ్యాంకు ప్రాంతంలో లైటింగ్ బాగా ఉండే విధంగా చూడాలన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు. లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్ ఓటీపీఫ్రాడ్స్, ఏపి కే ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నైట్ గస్తీలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశించారు. రోజువారీగా సీసీ కెమెరాల పనితీరును చెక్ చేయాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశించారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. పోలీసులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా ఈ సమావేశంలో పాల్గొన్న బ్యాంకు అధికారులు సందేహాలను , వారి యొక్క సమస్యలను ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీ విజయ్ కుమార్, యల్ డి యం ఏవి రమణ కుమార్, వివిధ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు రమేష్, శశిధర్, ముఖర్జీ , డిసిఆర్బి, సైబర్ సీఐలు శ్రీనివాసులు, మోహన్, జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల్లో చేసి చూపిచ్చే ప్రభుత్వం అని కచ్చితంగా నిరూపించాం

**కళ్యాణదుర్గం ఆగస్టు 02 మనంన్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన మాట ప్రకారం కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు హామీలు అమలు చేయగా నేడు ఐదవ హామీ అయిన అన్నదాత సుఖీభవ పీఎమ్ కిసాన్అమలుచేసి నేడు నిధులను కేంద్ర ప్రభుత్వం వాటా 2 వేల రూపాయలతో కలిపి రాష్ట్రం వాటా 5వేలుమొత్తం7వేల రూపాయలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46.86 లక్షల మంది రైతులకు ఏకంగా 3174.43కోట్లరూపాయలనుజమచేయగా కళ్యాణ దుర్గంనియోజకవర్గంలోని50,595మంది రైతులకు 35.42కోట్ల రూపాయలు లబ్ది పొందారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం



## సంక్షేమంలో చేనేతకు అగ్రస్థానం – సీసీహరి ఆధ్వర్యంలో మంత్రి సవితకు ఘన సన్మానం

**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 2 మనం న్యూస్ :** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమందేపల్లిలోని ఎంపీడీవో మండల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, కార్మికులకు, పేదలకు అండగా నిలిచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా వితంతువులకు స్పౌజ్ పెన్షన్లు అందజేశామన్నారు. 63.71 లక్షల మందికి 28 రకాల పెన్షన్లకు రూ.2,750.96 కోట్లు అందజేస్తున్నామన్నారు చేనేతల ఆర్థిక వృద్ధికి ఈ నెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గం ఉన్న వారికి 200 యూనిట్లు, మర మగ్గం ఉన్న వారికి 500 యూనిట్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నా మన్నారు.సోమందేపల్లి మండలంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మండలంలో 130 మందికి స్పౌజ్ పెన్షన్లు అందజేస్తున్నామన్నారుఅన్నదాత సుఖీభవ పథకం కింద 6,446 రైతన్నలకు మొదటి విడతగా రూ.7 వేలు చొప్పున రూ. 4.32 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా కొందరి రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ సమస్యలు తలెత్తాయని, వారి ఖాతాల్లోనూ త్వరలోనే నిధుల జమ చేస్తామని వెల్లడించారు. మండలంలో ఉన్న చేనేతలకు కొత్తగా 65 వర్క్ షెడ్లు మంజూరయ్యాయని, మరో 271 మందికి పనిముట్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చేనేతల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వారి మనుగడకు తోడ్పడే రీతిలో చేనేత కుటుంబాలకు మరమగాలకు సబ్సిడీ వర్తింప చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు, మాస్టర్ వీవర్ సీసీ.హరి ఆధ్వర్యంలో పలువురు చేనేతలు మంత్రిని కలిసి దుశాలవలు, పూలమాలలు, పుస్తకాలుఅందించి మంత్రుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి పరిష్కారానికి సోమందేపల్లి మండలంలో తొమ్మిది ఆర్వో ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఏడాదిలో సోమందేపల్లి మండలంలో రూ.5.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. సోమందేపల్లి టౌన్ లో రూ.4.37 కోట్ల ఉపాధి హామీ నిధులతో రోడ్లు నిర్మించామన్నారు. మండలంలో రూ.16.50 లక్షల విలువైన సీఎఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు.సోమందేపల్లి నుంచి ఆడదాకులపల్లి రోడ్డుమంజూరైందని,త్వరలో నిర్మించబోతున్నామని వెల్లడించారు. బీసీ బాలుర హాస్టల్ మంజూరైందని, వీలైనంత వేగంగా హాస్టల్ కు వసతి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఆలదపల్లిలో చౌకధాన్యపు డిపో ఆకస్మిక తనిఖీ

– తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం,ఆగస్టు 02,మనంన్యూస్:** అమరాపురం మండలం ,పంచాయతీ కేంద్రమైన ఆలదపల్లి గ్రామంలోని చౌకధాన్యపు డిపోను స్థానిక తహసీల్దార్ లక్ష్మీనరసింహం శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు.మొదట డిపోలోని బియ్యం,చక్కెర,నిల్వలను తనిఖీ చేపట్టారు.అనంతరం కార్డు లబ్ధిదారు లతో అయన ముఖాముఖిగా మాట్లాడారు. సదరు డీలర్ ప్రతినెల సరుకులను సక్రమంగా ఇస్తున్నారా? 1వ తేది నుంచి 15వ తేది వరకు డిపో డీలర్ అందుబాటులో ఉంటారా? తదితర విషయాలు పట్ల అయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డిపో వద్ద తప్పని సరిగా షాపు బోర్డుతో పాటు,స్టాక్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని అయన డీలర్ కు సూచించారు.ప్రభుత్వం పంపిణి చేస్తున్న నిత్యావసర సరుకులను కార్డు లబ్దిదారులకు సక్రమంగా పంపిణి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని అయన పలుసూచనలు,సలహాలు నిచ్చారు.వీరి వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్,విఆర్ఓ శివన్న పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సింగల్ విండో డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం

జమియత్ ఉలమా హింద్ గోరంట్ల సంస్థ సభ్యులు



**గోరంట్ల ఆగస్టు 2 మనం న్యూస్** : జమియత్ ఉలమా హింద్ గోరంట్ల సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో గోరంట్ల సింగిల్ విండో డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైననబీ రసూల్‌నుఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలతో సత్కరించి శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగాసింగల్‌విండోడైరెక్టర్ నబీ రసూల్ మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు నాకు అప్పగించినందుకు రాష్ట్ర మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నాకు అప్పగించిన బాధ్యతలను కూటమి నాయకులతో కలిసి రైతులకు సాయి శక్తులసహాయసహకారాలఅందిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలమా హింద్ గోరంట్ల శాఖ అధ్యక్షులు షఫీ మౌలానా , ఉపాధ్యక్షులు అబ్దుల్లా మౌలానా , ముజీబుర్ రెహ్మాన్ మౌలానా , జమియత్ కార్యదర్శి రియాజ్,ట్రెజరర్‌మునాఫ్,సభ్యులుముస్తఫా, ముఖ్తియార్, రియాజ్, అజ్మతుల్లా (ఇంజినీర్), ఆరీఫ్ సైపుల్లా,అజముతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి ఆగస్టు 2 మనంన్యూస్:** అన్నదాతల కళ్లలో ఆనందం నింపుతూ, రైతుల ఇళ్లల్లో పండుగ వాతావరణం తెస్తూ అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు నేడు ప్రారంభిచారు. సూపర్ సిక్స్ హామీల్లో మరొక హామీ విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం.కదిరి పట్టణం హిందూపురం రోడ్డు లో గల ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. (44,981) రైతు కుటుం బాలకు ముప్పైకోట్ల అరవై మూడు లక్షలు 30,63,000,00 /- మెగా చెక్కును రైతులకు కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దర్శి నియోజవర్గంలో ప్రారంభించారని ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ప్రత్యేక 20000 ఆర్థిక సహాయం అందజేయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం కంటే 6,500 ఎక్కువగా రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. మొదటి విడుదల భాగంగా నేడు 7000 రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతే రాజు ఈ దేశానికి వెన్నుముక రైతేనని రైతుల సంక్షేమం గురించి ఆలోచించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీల్లో భాగంగా నేడు నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ,కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్, టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిపివిపవన్ కుమార్ రెడ్డి,బీజేపీ నాయకులు కేశవరెడ్డి,జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా,మాజీ మహిళ కమిషన్ సభ్యురాలు పర్వీన్ బాను, టౌన్ కన్వీనర్ డైమండ్ ఇర్ఫాన్.రూరల్ కన్వీనర్ చెన్నకేశవులు, టీడీపి నాయకులు బహుద్దీన్, నాగేంద్ర, నాగురి శ్రీనివాస్ రెడ్డి,రైతు సంఘాల నాయకులు,టీడీపి నాయకులు, కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



**మడకశిర,ఆగస్టు 02,మనంన్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తెలిపారు.మడకశిర పట్టణంలోని మడకశిర రైతు సేవా కేంద్రం ఆవరణలో నియోజక వర్గస్థాయి అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ 2025 – 26 సంవత్సరం మొదటి విడత పెట్టుబడి నిధి విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,మడకశిర నియోజక వర్గం ప్రత్యేక అధికారి సూర్య నారాయణ రెడ్డి,స్థానిక ఇంచార్జి తహసీల్దార్ హసీనా సుల్తాన్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగర సాధికార సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప తదితరులు హాజరయ్యారు. సభాధ్యక్షునిగా మడకశిర మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గురుమూర్తి స్వామి వ్యవహరించారు.ఈ సందర్భంగా మడకశిర మండలం వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో అన్నదాత సుఖీబావ పథకం ద్వారా 43,3 00 మంది రైతులకు గాను రూ 29.52 కోట్ల నిధులను ప్రభుత్వం శనివారం విడుదల చేయడం జరిగిందన్నారు. వీటిలో మడకశిర మండలంలో 12,279 మంది రైతులకు గాను రూ 8.5 కోట్లు, గుడిబండ మండలం 9578 రైతులకుగాను రూ 6.5 కోట్లు,రొళ్ల మండలం 6446 మంది రైతులకు గాను రూ 4.4 కోట్లు, అగళి మండలం 5747 మంది రైతులు రూ 3.8 కోట్లు, అమరాపురం 9250 మంది రైతులకుగాను రూ 6.35 కోట్ల నిధులు రైతుల యొక్కబ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీబావ పథకంనకుసంబంధించినమెగాచెక్కునురైతులకుఅందజేశారు.ఈ కార్యక్రమంలో మడకశిర నగర పంచాయతీ చైర్మన్ నరసింహారాజు, మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మెంబర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**నల్లచెరువు ఆగస్ట్ 02 మనంన్యూస్:** మండల పరిధిలోని తలమర్ల వాండ్లపల్లి పంచాయతీ ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన పటాన్ రహమత్ బికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం సీఎం సహాయ నిధి చెక్కు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదన్నారు.వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.తమ ఆరోగ్య పరిస్థితిని గుర్తించి తమకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు,కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్, మల్లీ, కుమార్, రామాంజి తదితరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

– తహసీల్దార్ ఎంపీడీఓ వ్యవసాయ శాఖ అధికారులు



**అమరాపురం,ఆగస్టు 02,మనంన్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం నిదులువిడుదలకార్యక్రమంలోభాగంగామండలంలోని పంచాయతీ కేంద్రమైన మద్దనకుంట రైతు సేవా కేంద్రంలో శనివారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ లక్ష్మీ నరసింహ, ఎంపీడీఓ డి.రామారావు,మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ తదితరులు హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు బ్యాంకు ఖాతాల్లోకి తొలివిడత నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సందర్భంగావీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు సచివాలయం సిబ్బంది,రైరులతో కలసివీక్షించారు. ఈ సందర్భంగా ఏఓ మంజునాథ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రూ 2వేలు,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ 5వేలు మొత్తం రూ 7వేలు ను రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమా చేదయడం జరిగిందన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల అధికారులు,టిడిపి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు




**అమరాపురం,ఆగస్టు 02,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి శ్రావణమాసం రెండవ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ తెలిపారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి, కుంకు మర్చనలు చేసి,ప్రత్యేక అలంకరణ మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు.దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానోహం చేపట్టారు.ఈ కార్యక్ర మంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు,యాత్రికులు పాల్గొన్నారు.

## నూతన వితంతు పెన్షన్లు పంపిణీ

**నల్లచెరువు ఆగస్ట్ 02 (మనంన్యూస్):** మండల పరిధిలోని ఓరవాయి గ్రామంలోనూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.పి-4సర్వేవల్ల బడుగు బలహీన వర్గాల అట్టడుగు కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరుస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మూడు నెలలు కలిపి మొత్తం రూ.7000 రూపాయలు పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికిదక్కుతుందన్నారు.సూపర్‌సిక్స్‌పథకాలను ప్రవేశపెట్టి పేదప్రజలకుఆర్థికచేయూతనుఅందించడమేలక్ష్యంగాప్రభుత్వంఅడుగులేస్తుం దన్నారు. కార్యక్రమంలోగ్రామసర్పంచ్ గంగాదేవి, టిడిపి సీనియర్ నాయకులు పల్లె రామలింగారెడ్డి,నాగిరెడ్డి,రమణారెడ్డి,దేవేంద్ర,గంగిశెట్టి,రమణ,ఎల్లప్ప తదితర టిడిపినాయకులు,కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ



**డీ. హీరేహాళ్ ఆగస్టు 2 మనం న్యూస్:** వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి., రైతుల ఆదాయాన్ని అయిదారింతలు పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. డి హీరేహాల్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కుటుంబం ఎల్లప్పుడు ఆనందంగా ఉండాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వివిధ రకాల సాయం అందిస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కోటి నెరవేర్చుకుంటూ వెళుతున్నామన్నారు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం హామీ కూడా అమలు చేస్తామన్నారు. తొలి ఏడాదిలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. రైతుకి ఇచ్చిన హామీ మేరకు ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేల పెట్టుబడిసాయం ప్రారంభిస్తున్న ఈరోజు రైతులకు ఎంతో శుభదినం అన్నారు. కేంద్రం ఇస్తున్న ఆర్థిక సహాయంతో కలుపుకొని మూడు విడుదలగా ఈ సాయం విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని 42,533 రైతు కుటుంబాలకు రూ.29.77 కోట్ల రూపాయలు తొలి దశలో మంజూరు అయిందన్నారు. రాబోయే రెండు దశల్లో కలిపి ఏడాదికి రూ.90 కోట్లుఈపథకం కింద ఆర్థిక చేయూత లభిస్తుందని వివరించారు. పెట్టుబడి సాయంతో పాటు పంటల బీమా అమలు చేస్తుండటం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని పేర్కొన్నారు. వీటితో పాటు రైతులకు అనేక విధాలుగా ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందన్నారు. బహిరంగమార్కెట్‌లోగిట్టుబాటుధర లభించనప్పుడు రైతు పంట ఉత్పత్తులను ఎం ఎస్ పి పై కొనుగోలు చేయడం, జొన్నలు కందులు, వేరుశనగ తదితర విత్తనాలపంపిణీ, సబ్సిడీపై రైతులకు అవసరమైన అధునాతన వ్యవసాయ పరికరాలు, కిసాన్ డ్రోన్లు, ట్రాక్టర్లు, డ్రిప్ స్ప్రింక్లర్స్ పరికరాలు విరివిగా ఇస్తున్నామన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం పూర్తి అండగా ఉం టుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, చంద్రబాబు పాలన సామర్థ్యం, పవన్ కళ్యాణ్ సహకారం, యువ నాయకుడు లోకేష్ బాబు అపార మేధస్సుతో రాష్ట్రం పెట్టుబ డులకు గమ్య స్థానంగా మారిందన్నారు. వీరందరి తెలివితేటలు, కష్టంతో మనమంతా హాయిగా, ఆనందంగా బతకడానికి అవకాశం వచ్చింద న్నారు. అప్పుల ఊబిలో పూర్తిగా కూరుకుపోయిన రాష్ట్రంలో కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో




చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ఇలాంటి సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎలా చేయాలన్న సంకోచం కాస్త ఉండేద న్నారు. అయితే చంద్రబాబుకున్న అనుభవం, పాలన సామర్థ్యంతో రాష్ట్రాన్ని ప్రగతి పతం వైపు తీసుకెళుతున్నారన్నారు. మీ అందరి ఆధారాభి మానాలు ఆశీస్సులుకూటంప్రభుత్వానికిఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ కిషోర్ రెడ్డి నిర్మల్ కుమార్ తాహ సిల్దార్ సాకే శ్రీనివాసులు మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, జనసేన మంజునాథ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ నాగల్లీ రాజు, ఎంపిటిసి మండి మల్లికార్జున మల్లీ గౌడ చర్లపల్లి మల్లి కేతి సొసైటీ చైర్మన్ మల్లికార్జున గౌడ వేమ రెడ్డి గోవిందు మాజీ ఎంపిటిసి వెంకటేశులు స్టోర్ డీలర్ సీనా మాజీ సర్పంచ్ కెసి. హనుమంతు గొడసనపల్లి నాయకులు శ్రీకాంత్ రెడ్డి రామ్ రెడ్డి హనుమంత రెడ్డి మకాస్ వెంకటేశులు బోయ నాగ తిప్పేస్వామి మాకాసి బసవ రామకృష్ణ మడే నహళ్లి హనుమంతుగంగన్నహనుమంతు ప్రజలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే చంద్రన్న ధ్యేయం

- అన్నదాత సుఖీభవ నిధులు విడుదల పట్ల కృతజ్ఞతలు
- టిడిపి జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ

**అమరాపురం,ఆగస్టు 02,మనంన్యూస్:** రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ధ్యేయమని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు ప్రధాన కార్యదర్శి కెవెల్ ఉగ్రనరసింహ తెలిపారు.మండల కేంద్రమైన అమరాపురంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి హామీల్లో భాగంగా తాము అధికారంలోకి వస్తూనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ 20వేలు రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షులు,ప్రస్తుత సిఎం చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చిన విషయం తెల్సిందేనన్నారు.దీనిలో భాగంగానే ఆగస్టు 2న శనివారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన రైతు పక్షపాతి సిఎం చంద్రబాబు అయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.టిడిపి హయాంలోనే రైతన్నలకు అన్నివిధాలుగా మేలు జరిగిన విషయం తెల్సిందేనన్నారు.కరువు కాటకాలకు నిలయమైన ఉమ్మడి అనంతపురము జిల్లా రైతంగానికి తక్కువ



నీటితో ఎక్కువ లాభం చేకూరలా తుంపరు సేద్యం పథకం ద్వారా రైతులకు రాయితీతో డ్రిప్ పరికరాలు పంపిణి,రైతు రథం పేరిట సబ్సిడీతో కూడిన ట్రాక్టర్ పంపిణి,ఉద్యానవన పథకం ద్వారా పండ్ల తోటలు పెంపకంనకు నిధులు మంజూరు ఇలా రైతన్నల బాగోగుల ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.గత వైఎస్ఆర్సీపీ 5సంవత్సరాలు పాలనలో రైతు సంక్షేమ పథకాలను తుంగలో తొక్కేయడమే కాకుండ రైతు బాగోగుల కోసం టిడిపి హయాంలో అమలవుతున్న రైయితీ పథకాలన్నింటిని రద్దు చేసిన ఘనత వైసీపీ జగన్మోహన్ రెడ్డికే దక్కిన విషయంను అయన గుర్తు చేసారు.తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి బాగస్వామ్యం కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు సారథ్యంలో రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడాలన్న ధ్యేయంతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం అ మలుచేస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధి రెండు కలసి రూ 20వేలు మూడువిడతలుగా నిధులను రైతు బ్యాంకు ఖాతాల్లోకి జమా చేయడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగానే శనివారం రూ 7వేలు రైతు బ్యాంకు ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. ఏదిఏమైనను ఎన్నికల్లో ప్రజలకు కూటమి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటే అమలుకు శ్రీకారం చుడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడుకు రైతాంగం తరపున జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి కెవెల్ ఉగ్రనరసింహ ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బివెల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల వారి బాధలను భరించలేక మహిళా ఆత్మహత్య

– ఏఎస్ఐ రామాంజినేయులు

**అమరాపురం,ఆగస్టు 02,మనంన్యూస్:** అప్పులవారి బాధలను భరించలేక ఓ మహిళా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అమరాపురం మండలం,ఆలదపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.స్థానిక ఏఎస్ఐ రామాంజినేయులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. ఆలదపల్లి గ్రామానికి చెందిన కెంచమ్మ (59),ఆమె భర్త వీరభద్రప్ప గత 20 సంవత్సరాలు కిందట వంటిపై కిరోషిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని,మృతురాలు నివాసం ఉంటున్న పాత ఇల్లు పీకేసి కొత్తగా ఇంటి నిర్మాణం చేసుకున్నరన్నారు.సదరు కొత్త ఇంటినిర్మాణం కోసం,తమ కుటుంబ అవసరాలకోసం డ్వాక్రా మహిళా సంఘంలో,దింతో పాటు గ్రామంలో కొందరితో సుమారు రూ 4లక్షలు వరకు అప్పులు చేసుకుందన్నారు.అప్పులు తీర్చేందుకు తన కుమారుడు బెంగళూరుకు కూలి పనులు కోసం పోయాడని దింతో ఆమె అప్పులు వారి బాధలతో శుక్రవారం రాత్రి తన కుమార్తెను పలకరించి తన ఇంటిని చేరుకుందన్నారు.ఏమైందో తెలియదు కాని శనివారం ఉదయం సుమారు 6-30 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆమె ఆత్మ హత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.బెంగళూరు నుంచి వచ్చిన మృతురాలి కుమారుడు ఈరన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనున్నట్లు ఏఎస్ఐ రామాంజినేయులు తెలిపారు



# జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 2 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడారు. తెలుగు నాటక రంగానికి కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ప్రఖ్యాత సాహితీవేత్త, నాటక కళాకారుడు, కవి బాళ్లారి రాఘవ . తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి. 1878లో కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించిన రాఘవ , చిన్ననాటి నుంచే నాటకాల పట్ల ఆసక్తి చూపారు. ఆయన రచించిన ప్రముఖ నాటకాలు "రఘునందన", "హరిశ్చంద్ర", "ద్రౌపది" వంటి క్లాసిక్ నాటకాలు నాట్యరంగంలో చరిత్రాత్మక స్థానం సంపాదించుకున్నాయి. తెలుగు నాటకరంగానికి నూతన శైలిని పరిచయం చేసిన రాఘవ , నాటక ప్రదర్శనల్లోని పాత్రలలో జీవం పోసే మేటి నటుడిగా కూడా పేరు గడించారు. ఆయన నటన, వాక్చాతుర్యం, అభినయం తెలుగు ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బళ్లారి రాఘవ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం పలు పురస్కారాలు ప్రదానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీతో పాటు ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఆర్ ఎస్ ఐ లు మగ్బుల్,రమేష్‌నాయక్ , తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులకు అండగా బెలుగుప్ప ఎస్ఐ శివ



**బెలుగుప్ప ఆగస్టు 2 మనంన్యూస్ :** కళ్యాణ్ దుర్గం పట్టణంలోని మారంపల్లి కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గురుకులం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బెలుగుప్ప ఎస్ఐ శివ 15వేల రూపాయలు విలువచేసే స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఎస్సై శివ సార్ ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మోహన్ పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు అందజేశారు. ఎస్సై శివ కూడా ప్రిన్సిపాల్‌కి ఫోన్ చేసి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే స్కాలర్షిప్లు ఉత్తమ అవార్డులు కూడా ఇస్తానని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకోవడం వల్ల ఉన్నత ఉద్యోగ అవకాశాలు వస్తాయి అని తెలిపారు



ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్ఐ శివకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ ప్రిన్సిపాల్ నాగరాజు జూనియర్ అసిస్టెంట్ కుల్లాయి స్వామివిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులను ఆదుకునేది టీడీపీ ప్రభుత్వమే..

– టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

**అనంతపురం, ఆగస్టు 02, మనంన్యూస్ :** రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేది ఒక్క తెలుగుదేశం పార్టీనేని, రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతోఅన్నదాతసుఖీభవపథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకి కేంద్రం ఇచ్చే 6వేల రూపాయలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం 14వేల రూపాయలు కలిపి 20వేల రూపాయలు మూడు దపాలుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, మొదటి విడతగా సార్వా పంటకు సహాయంగా సంబంధించి శనివారం కేంద్రం పీఎం కిసాన్ 2వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 5వేల రూపాయలు కలిపి 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా దాల్వా పంటకు సహాయంగా సంబంధించి రెండవ విడతగా అన్నదాత సుఖీభవ 5వేల రూపాయలు, పిఎం కిసాన్ 2వేల రూపాయలు కలిపి 7వేల రూపాయలు, అదేవిధంగా మూడవ విడతగా వేసవిలో అపరాలు పండిరచుకొనుటకు సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 4వేలరూపాయలు,పిఎంకిసాన్ 2వేల రూపాయలు



కలిపి6వేలరూపాయలుజమచేయడం జరుగుతుందన్నారు. అలాగే త్వరలో కౌలు రైతులకు ఏడాదికి రెండువిడతల్లో20వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని ఈటె స్వామిదాసు తెలియజేశారు.

# 7న చలో గోవా జయప్రదం చేయండి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

**అనంతపురం, ఆగస్టు 2 మనం న్యూస్ :** ఈనెల 7వ తేదీన గోవాలో నిర్వహించ తలపెట్టిన అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభకు జిల్లావ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో 'చలో గోవా' కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుభాస్కర్‌బాబుమాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, బీసీలడిమాండ్లసాధనకోసంభవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికిగోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు



తెలిపారు. ఈ మహాసభకు దేశంలోని కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అఖిలపక్ష పార్టీల అధ్యక్షులు, జాతీయస్థాయి నేతలు తదితరులు హాజరవుతాం^న్నారు. కావున ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గౌతమ్, రామాంజి, ప్రవీణ్, కాశీ, ముఖేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 2 మనంన్యూస్ :** శనివారం బుక్కరాయ సముద్రము ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య , అనంతపురము ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ రామ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటు సారా స్థావరాలపై దాడులు క్రమంగా నిర్వహిస్తూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, అక్రమ మద్యం రాకుండా అరికట్టాలని, బైండోవర్స్ కంప్లీట్ చేయడంతో పాటు నవోదయం విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోనిరికార్డులనుపరిశీలించారు. కార్యక్రమంలో బుక్కరాయ సముద్రము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగ సునీతారాణి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బిడ్డ పల్లా మంజునాథ్ పోలీస్ ఉద్యోగానికి ఎంపిక పట్ల హర్షం



**ఓడి చెరువు, ఆగస్టు 02,మనం న్యూస్:** ఓడి మండలం ఉంట్లవారిపల్లి కి చెందిన రైతు పల్లా రామకృష్ణ పల్లా సభద్రమ్మ కుమారుడు మంజునాథ్ పోలీస్ ఉద్యోగం సంపాదించాడు. ఇటీవల ప్రకటించిన పోలీసు ఉద్యోగ నియామక ఫలితాల్లో మంజునాథ్ 133 మార్కులు సాధించి 127 వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు తమ కుమారుడు చదువుకుంటూనేసమయం దొరికినప్పుడల్లా ట్రాక్టర్ డ్రైవింగ్ పని వెళ్లి చదువుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. తమ గ్రామానికి చెందిన మంజునాథ్ పోలీసు ఉద్యోగం పొందడంతో స్నేహితులు, స్థానిక గ్రామస్తులు బాణసంచా పేల్చి సంబరాలు జరూపుకున్నారు.

## కెకె పాళ్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**గుడిబండ,ఆగస్టు 02,మనంన్యూస్:** గుడిబండ మండలం,కె కె పాళ్యం గ్రామంలో శనివారం అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ జగదాంబ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు భాగంగా ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే అంతర్జాతీయ తల్లి పలు వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం కె కె పాళ్యంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పలు వారోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశాల మేరకు, గుడిబండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ గంగా రత్న ఆదేశాలతో సూపర్వైజర్ ఆధ్వర్యంలో గుడిబండ మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగాఅంగన్వాడీవనితకుమారిమాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతతపట్ల వివరించారు. తల్లులు, గర్భవతులు, బాలింతలకు తల్లి పాలు శ్రేష్ఠత గురించి ఈ సమావేశంలో స్పష్టంగా వివరించారు. తల్లులకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి,తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము కాన్సర్ రాదన్నారు. గర్భసంచి త్వరగా యదాస్థితికి వస్తుందన్నారు. తల్లి బిడ్డ మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలుత్రివేణి,శకుంతల,భాగ్యమ్మ,పిల్లల తల్లులు,తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో 9వ రోజు శ్రీ చక్రపూజ



**మడకశిర,ఆగస్టు 02,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని రెండవ షిర్డిగా ప్రసిద్ధి చెందుతున్న శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీ చక్రపూలలో భాగంగా 9వ రోజైన శనివారం ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా బాబా వారికి ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. పట్టణంలోని మహిళలు భక్తి శ్రద్దలతో శ్రీ చక్ర పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బాబా భక్తులు,పట్టణం నకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా వెంకటలక్ష్మి బాధ్యతలు స్వీకరణ



**నల్లచెరువు ఆగస్ట్ 02 మనంన్యూస్ :** మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా వెంకటలక్ష్మి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు, ఐసిడిస్ ప్రాజెక్టు సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా అందించే పోషక విలువలు కలిగిన సరుకులను సక్రమంగా గర్భవతులకు, బాలింతలకు అందే విధంగా చూస్తామన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడిసెంటర్లలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడా కూడా అంగనవాడి సెంటర్లలో అవకతవకలు జరగకుండా చూసుకుంటామన్నారు.

# కుందుర్పి మండలంలో 9851 మంది రైతులకు పీఎం కిసాన్ 2000/- రూపాయలు

**కుందుర్పి, ఆగస్టు 02,మనంన్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు శనివారం విడుదల చేసిన పిఎం కిసాన్ నిధులుల్లో భాగంగా మండల రైతులకు 1.97 కోట్ల రూపాయలు, అన్నదాత సుఖీభవ కింద 4.93 కోట్ల రూపాయలు వెరసి 6.90 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలకు శనివారంజమ అయినట్లు స్థానిక మండల వ్యవసాయాధికారి విజయకుమార్ బత్తిని మీడియాకు తెలిపారు. ఈ సందర్భంలో మండలంలోని రైతులు పీఎం కిసాన్. అన్నదాత సుఖీభవ. డబ్బులు అకౌంట్‌లోకి జమ చేసిన శుభ సందర్భంలో కూ టమి ప్రభుత్వముకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన

**నల్లచెరువు ఆగస్ట్ 02 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కిషోరి వికాసంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ల ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిషోరీ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.బాలికలకు 18 సంవత్సరాలు,బాలులకు 21 సంవత్సరం పూర్తి అయ్యేంతవరకు వివాహాలు చేసుకోరాదన్నారు.చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు వస్తాయన్నారు.చిన్నవయసులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్.సూపర్వైసర్లు జయమ్మ,పద్మావతమ్మ, అంగన్వాడి కార్యకర్తలు సర్పతి తదితరులు పాల్గొన్నారు.




# అంజన్న ఆలయంలో లడ్డు ప్రసాదాల పేరుతో అధిక ధరలకు విక్రయాలు

- సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు
- లడ్డు కౌంటర్ లకు అనుమతి ఉందా?
- ఒక్కో ప్యాకెట్ రూ 100 లా..!
- భక్తులకు ఇబ్బందులపై ద్రుష్టి సారించాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపం
- స్వామి వారి దర్శనం... తప్పవు తిప్పలు
- అంతా గోవిందే

**బొమ్మనహాల్ ఆగష్టు 2 మనంన్యూస్:** మండలంలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రంలో అనదికారికంగా లడ్డు విక్రయాలు జరుపుతు న్నారని ప్రజలు, భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలు అయిన మురడి,నేమకల్లు, కాసాపురం ఈ మూడు పుణ్యక్షేత్రాలను ఈ మాసంలో ఎక్కువ శాతం ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున సందర్శించి స్వామి వార్లను శ్రావణ సోమ, మంగళ,శుక్ర, శనివారలలో ఒకే రోజు ఈ మూడు పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం. దీన్నే అదునుగా మలుచుకున్న కొంతమంది అక్రమ సంపాదనే లక్ష్యం గా మండలంలోని నేమకల్లు ఆలయం లో స్వామి వారి ప్రసాదం పేరుతో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు.ఆలయం లో విక్రయిస్తున్న ఆ లడ్డు ప్రసాదం నాణ్యత లేదని వచ్చిన భక్తులు ఆరోపిస్తున్నారు.ముఖ్యం గా స్వామి వారి ప్రసాదం గా భావిస్తున్న ప్రజలు నాణ్యత లేని లడ్డు ను కొనుగోలు చేసి తినే సమయం లో స్వామి



వారి భయం భక్తి తో గొంతులోకి మింగిమింగకా అలానే తింటున్నారు.ఎంతో భక్తి శ్రద్దలతో స్వామి వారి పుణ్యక్షేత్రానికి కుటుంబ, బందుమిత్రులుతో కలిసి వస్తే అక్కడి చుట్టూపక్కల గల దుకాణాలు, పిల్లలు ఆడుకునే వస్తువులు అన్ని చోట్ల దొరికే ధరకన్నా అక్కడ రెట్టింపు ధరకు అమ్ముతున్నారని సమాచారం.దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తుల కు దర్శనం, ప్రసాదాలు,అధిక ధరలకు దుకాణాల్లో అమ్ముతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు మాత్రం పర్యవేక్షణ అంతంతమాత్రమేనని పలువురు చర్చనీయాంసంగా మారింది. కావున ఇప్పటికికైన సంబంధిత అధికారులు వచ్చిన భక్తులకు దర్శనం కు ఇబ్బంది కలగకుండా వారికి దర్శనం వేళలో అన్ని విధాలా సౌకర్యాలని కల్పించాలని భక్తులు కోరుచున్నారు.దీనిపై మనం దినపత్రికఫోన్‌కాల్ ద్వారా ఎండోమెంటల్ అధికారి నరసింహారెడ్డి ని సంప్రదించగా లడ్డు కౌంటర్లకు అనుమతి ఇవ్వలేదు, విక్రయించరాదను వారికి హెచ్చరికలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు.

# ప్రకృతిని బాధ్యతగా కాపాడితేనే హక్కులు మిగిలేది

- ప్రకృతిని కాపాడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ
- విద్యార్థి దశలో పర్యావరణ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు



**చిలమత్తూరు, ఆగస్ట్ 2, మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు సమీపంలో గల టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే వెల్ఫేర్ హాస్టల్ నందు కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడుకోకపోతే అన్ని హక్కులు కోల్పోతారని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలని శక్తివంతమైన ప్రాణశక్తినిచ్చే వనరులను సృష్టించుకొని తద్వారా ఉన్నత వ్యక్తిత్వవికాసం ఎలాపొందాలి అన్న అంశంపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల తమ హక్కులను కోల్పోతున్నారని, చేయాల్సిన పనులు చేయకపోవడం వల్ల స్వయంగా తామే నష్టపోతూ జీవితాన్ని వ్యర్థం చేసుకుంటున్నారని, నిజమైన విద్యార్థి హక్కులు అంటే బాధ్యతగా ఉండడం ఆరోగ్యంగా ఉండడం ప్రకృతిని పరిరక్షించుకోవడం యోగా ధ్యానం చేస్తూ కళాశాలలో బోధించిన పాఠాలను పూర్తిగా అన్వయించుకొని ఉత్తమ విద్యార్థిగా ప్రథమ స్థానంలో నిలిస్తేనే తన హక్కులను పొందినట్లు అవుతుందని, లేకపోతే తప్పక వారి హక్కులను స్వయానా వారే కోల్పోతున్నారని విద్యార్థులకు గుర్తు చేశారు. ఇప్పటికైనా మీ హక్కులను మీరు గుర్తు చేసుకోవాలని తద్వారా గ్రామ స్థాయి నుంచి శక్తివంతమై, ఉన్నత స్థానంలో నిలిచి సమాజ సేవ చేయాలని పేర్కొన్నారు. శక్తిహీనులుగా ఉంటే సమాజం చిన్న చూపు చూడడమే కాకుండా ఆరోగ్యం ఆనందం ఉన్నత స్థితిని కోల్పోతారని ఇప్పటికైనా బుక్కును చూడటంతో పాటు ముక్కును కూడా చూస్తూ ప్రాణాయామం ధ్యానం చేసి శక్తివంతులు కావాలని తెలియజేశారు. అప్పుడే మనిషిలో ఉన్నత భావాలు మేల్కొంటాయని జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారని గుర్తు చేశారు. తదనంతరం మనుషులు జీవించడానికి కావాల్సిన ఫుడ్ ఆక్సిజన్ వాటర్ ఎకో సిస్టం సాయిల్ కన్జర్వేషన్ టెంపరేచర్ బ్యాలెన్స్ చేసే ప్రకృతిని కాపాడుకుంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలోనేషనల్‌హ్యూమన్‌రైట్స్‌కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర రాజు, సంస్థ సభ్యులు ఇంతియాజ్ భాష, అబ్దుల్ రహీం, ప్రణీత, కల్పన, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి

– డీసీఎంఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు

**పుట్టపర్తి ఆగస్టు 2 మనంన్యూస్ :** పిఎం కిషన్ అన్నదాత సుఖీభవ సొమ్మును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు రైతులను కోరారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో నియోజకవర్గం స్థాయి 2025 – 2026 సంవత్సరం కు సంబంధించిన అన్నదాత మరియు పీఎం కిషన్ మొదటి విడత పంపిణీ కార్యక్రమం స్థానిక సహకార పరపతి సంఘం కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ తో పాటు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ ఏడి శుభదాస్ , ఏఎంసి ఛైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ మంగ్లీ బాయ్ సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, విజయ కుమార్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీ రామ్ నాయక్ ,పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, పాల్గొని ప్రసంగించారు.అన్నదాత సుఖీభవకు సంబంధించిన డబ్బులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు






కావలసిన వ్యవసాయ పరికరాలు 50 శాతం సబ్సిడీతో ,బోరు బావులు ఉన్న రైతుల 90 శాతం సబ్సిడీతో డ్రిప్ అలాగే 50శాతం స్ప్రింక్లర్ ఇస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పుట్టపర్తి నియోజకవర్గం అన్నదాత సుఖీభవ లబ్ధి పొందిన రైతులు 44348 మంది రైతులు డబ్బులు 30,37,96000 లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు మాట్లాడుతూ రైతులు ఈకే వేసి పెండింగ్ ఉన్నట్లయితే రైతు సేవ కేంద్రం నందు రైతులు ఈకే వేసి చేయించుకోవాలని తెలిపారు. రైతులు సాంకేతి పద్ధతులను వినియోగించుకోవాలని డ్రోన్ గురించి వాటి లాభాలు సబ్సిడీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభ దాస్ గ్రామ సర్పంచ్ మంగ్లీ బాయ్ఏఎంసీ ఛైర్మన్ పూల శివప్రసాద్ సింగల్ విండో అధ్యక్షులు విజయ్ కుమార్ , బిజెపి జిల్లా ఎగ్జిట్ నెంబర్ విక్రమ్, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,పుట్టపర్తి మండలం తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులురైతుసేవకేంద్రసిబ్బంది, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొమ్మయ్య , పిఎసిఎస్ డైరెక్టర్ కుల్లప్ప ,తిప్పే నాయక్ రైతుసోదరులు ఉన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది

జనసేన నేత చిలకం మధుసూదనరెడ్డి



**ధర్మవరం ఆగష్టు 01 మనంన్యూస్ :** ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తమ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జరిగిన అన్నదాత సుఖీభవ - పీయం కిసాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం లైవ్ లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ప్రసంగాలను రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం నేడు ప్రారంభం కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ రూ. 20 వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ. 3,174.43 కోట్లు నగదు జమ కానుందన్నారు. ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 38933 మంది రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ క్రింద 26 కోట్ల 57 లక్షల 27 వేల రూపాయల నిధులు మంజూరు కావడం శుభపరిణామం అన్నారు. అదేవిధంగా ఈ నెల 15 నుండి స్త్రీలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పేరుతో మొదలవుతుందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తమ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియజేశారు.

# ప్రజల మెచ్చిన నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**నంబులపూలకుంట ఆగష్టు 2 మనంన్యూస్ :** తెలుగుదేశం యువ నాయకుడు వంక మద్దిరవీంద్ర ఒక సమావేశంలో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు గత ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపేరుతోరాష్ట్రనిఅభివృద్ధి చేసిందిఏమీలేదు. మనముఖ్యమంత్రి ప్రజానేత లోటు బడ్జెట్ తో ప్రారంభమై రాష్ట్రాన్ని అభివృద్ధిపథకంలోనడుపుతున్నారు ఏడాది పాలనలో ఏ నాయకుడు చేయలేని విధంగాసూపర్‌సిక్స్‌పథకాలలో ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాల అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దే .

# జాతీయస్థాయి హాకీ పోటీలకు సత్యసాయి జిల్లాక్రీడాకారిణిలు ఎంపిక



**ధర్మవరం ఆగస్ట్ 02 మనంన్యూస్ :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు కాకినాడలోజరుగుతున్న15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లాకు చెందిన సింధు, ప్రవితలు ఎంపికయ్యారు. జూన్ నెలలో భీమవరంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో సత్యసాయి జిల్లా జట్టు మూడవ స్థానంలో నిలిచింది. అక్కడ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు రాష్ట్ర హాకీ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్, సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి.సూర్యప్రకాష్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిలను సత్యసాయి జిల్లా హాకీ అసోషియేషన్ అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు,గౌరవాధ్యక్షులుబండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు, సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హస్సేన్ డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్,అమునుద్దీన్,కిరణ్, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

# రాష్ట్రస్థాయి 'ప్రజావాణి' సదస్సుకు డాక్టర్ నల్లాని రాజేశ్వరి

– 4న విజయవాడలో నిపుణులతో సంప్రదింపులు



**అనంతపురం, ఆగష్టు 2 మనంన్యూస్ :** "మహిళలు, బాలికల మెరుగైన జీవితానికి మంచిమార్గాలు" అనే అంశంపై చర్చించేందుకు నిపుణుల బృందంలో ప్రముఖ సామాజికవేత్త, కాలమిస్ట్ డాక్టర్ నల్లాని రాజేశ్వరికి చోటు దక్కింది. విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశానికి అతిథిగా హాజరై తగిన సూచనలు, సలహాలివ్వాలని "ప్రజావాణి" సదస్సు నిర్వాహకురాలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి ఈ మేరకు ఆహ్వాన పత్రిక పంపారు. డిగ్నిటీ ఫర్ ఉమెన్ ఫోరమ్, మహిళా సంఘాల ఐక్యవేదిక, జస్ట్ రైట్స్‌ఫర్ చిల్డ్రన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫార్చ్యూన్ మురళి పార్క్ హెూటల్ లో సమావేశం ఉంటుందని తెలిపారు. గృహ హింస, లింగ వివక్ష, పని ప్రదేశాల్లో రక్షణ, గౌరవం, మానవ అక్రమ రవాణా, బహిరంగ ప్రదేశాల్లో రక్షణ, సామాజిక సంరక్షణ,డిజిటల్, సైబర్ రక్షణ, బాల్య వివాహాలు, బాలికలపై హింస, మహిళల ఆరోగ్యం, జనాభా చైతన్యంతదితరాంశాలపైలోతైన చర్చ ఉంటుందని వివరించారు. దైనందిన జీవితంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తగిన పరిష్కారాలను సూచిస్తూ "ప్రజావాణి" నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు చెప్పారు. సామాజిక సమస్యలను చర్చించి, విలువైన సలహాలు, సూచనలిచ్చే ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు డాక్టర్ నల్లాని రాజేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఎస్కెయూ సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ, కవి గుత్తా హరి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# అమరాపురం శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,ఆగస్టు 02, మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం బస్ స్టాండ్ ఎదురుగా వెలసిన శ్రీ శనీశ్వర స్వామికి శ్రావణమాసం రెండవ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,వెండి కవచాలుతో అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. శ్రావణమాసంలో శ్రీ శనీశ్వర స్వామిని దర్శించుకుంటే సకల కష్టాలు దూరమతాయన్న భక్తుల ఆపరానమ్మక విశ్వాసం. ఈ నేపథ్యంలో స్వామివారిదర్శనంకోసంఅమరాపురంపట్టణవాసులతో పాటు,మండల చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ శనీశ్వర స్వామిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం విశేషం.

# సీనియర్ టీడీపీ నేత డీలర్ ఇదయతుల్లా అనారోగ్యంతో మృతి



**తనకళ్ళు, ఆగస్టు 2 (మనంన్యూస్):** తనకల్లు మండల సీనియర్ టీడీపీ నేత తనకళ్ళు పీర్ల పండగ ముజావరి తనకళ్ళ డీలర్ ఎంతో మందికి నాటు వైద్యం చేసి మండల వాసులకు సుపరియస్తుడు మృదు స్వభావి బీ.ఎస్ ఇదయతుళ్ళ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మండల వాసులు మాట్లుడుతూ :-ఎంతో మందికి అనారోగ్యంతో ఉన్న వారికి అతని దగ్గరికి వెళ్తే బాగుచేసేవారణి, సూదీర్ఘ కాలం మొహరం పీర్ల పండగను తన భుజాలకు ఎత్తుకుని బ్రహ్మోడంగా జరిపిన అయన మాజీ ముఖ్యమంత్రి దివంగత జన మెచ్చిన నేత నంద మూరి ఎన్టీ రామరావు తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి పార్టీలో ఉంటూ ప్రజల మెప్పు పొందిన నేత డీలర్ ఈరోజు చనిపోయారు అని వార్త మండల కేంద్రంలోని ముస్లిం సోదరులతో పాటు, అన్ని వర్గాల ప్రజలు దుఃఖ సంద్రంలో మునిగిపోయామని మండల వాసులు తెలిపారు

# పాదయాత్రలో వచ్చిన విజ్ఞప్తులకు స్పందించి సహాయ హస్తం అందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

– పాదయాత్రలో మాట ఇచ్చి నెరవేర్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ – ధర్మవరంలో కుట్టు మిషన్, వినికిడి పరికరాల పంపిణీ



**ధర్మవరం, ఆగస్టు 02 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్‌ప్రజలఅభ్యర్థనలపై సానుకూలంగా స్పందిస్తూ శనివారం ధర్మవరం పట్టణంలో రెండు కుటుంబాలకు జీవనోపాధి, ఆరోగ్య సహాయాన్ని అందించారు. తాజాగా ముగిసిన పాదయాత్రలో మంత్రివారిని కలిసిన తిక్క స్వామి నగర్ 7వ వార్డుకు చెందిన లక్ష్మి, నారాయణ స్వాములు తమ జీవనోపాధికి కుట్టు మిషన్ అవసరమని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యను తక్షణమే పరిగణనలోకి తీసుకున్న మంత్రి, సంబంధిత అధికారులను ఆదేశించి కుట్టు మిషన్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం ధర్మవరం పర్యటన సందర్భంగా మంత్రి వారినీ స్వయంగా కలసి కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా, గాంధీనగర్ 18వ వార్డుకు చెందిన చేనేత కార్మికురాలైన చింత సావిత్రి వినికిడి లోపంతో బాధపడుతున్న విషయం పాదయాత్రలో మంత్రికి తెలియజేయబడింది. వెంటనేవైద్యాధికారులతో సంప్రదించి అవసరమైన వినికిడి పరికరాలు అందించాలని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ ఆమెకు స్వయంగా వినికిడి యంత్రాలను అందజేశారు. ప్రజల సమస్యల పట్ల మంత్రి స్పందించిన తీరు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతోంది. పాదయాత్రల్లో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని గమనిస్తూ, వాటిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చర్యలు చేపట్టారు.

# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు దిశగా కూటమి ప్రభుత్వం

– అన్నదాత సుఖీభవ నిధులు విడుదల పట్ల హర్షం – చిరు పవన్ అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా

**మడకశిర,ఆగస్టు 02,మనంన్యూస్:** 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటే హమలుచేసే దిశగా సిఎం చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అడుగులు వేయడం మంచి శుభపరిణామమని మడకశిర నియోజకవర్గం చిరంజీవి,పవన్ కళ్యాణ్‌ల అభిమానసంఘం నాయకులు,జన సైనికుడు కెవిస్ వెంకటేష్ గుప్తా తెలిపారు. శనివారం విలేకరులతో అయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల పట్ల అయన తన హర్షం వ్యక్తం చేసారు. సంవత్సరంనకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి,అన్నదాత సుఖీబావ రెండు పథకాలు కలసి రూ 20వేలు రైతన్న ల బ్యాంకు ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుం దన్నారు. దీనిలో భాగంగానే శనివారం తొలి విడతగా రూ 7వేలు నిధులు విడుదలకు శ్రీకారం చుట్టడం మంచి శుభపరిణామమన్నారు. అదేవిదంగా ఇదే నెలలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనను ఎన్నికల హామీల హామలుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుండడం చూసి ప్రతిపక్ష నాయకుల గుండెల్లో రైళ్లు పరుగేత్తడం ప్రారంభమైందన్నారు. కూటమి నాయకులు తమ కాలర్ ఎగురావేసే రోజులు రావడం తత్యమని జనసైనికుడు వెంకటేష్ గుప్తా తన ఆశభావాన్ని వ్యక్తం చేసారు.



# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం మొదటి విడత ప్రారంభం

## జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, ఆగస్టు 02 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి శనివారం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ మహబూబ్ భాష, సర్పంచ్ లాలితమ్మ, ఎడిఏ అల్తాఫ్ భాష, మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, మాండల కన్వీనర్ మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి దర్శి నుండి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. దేశంలో మన రాష్ట్రంలో ఈ పథకం కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ పథకం కింద లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు. ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 13,500 రూపాయల కన్నా మిన్నగా కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు ఇస్తోందని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయ పాలెం గ్రామం నుండి మొదటి విడత 2025- 26 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకానికి ముఖ్యంగా సన్నకారు మరియు చిన్న రైతులు, దేశీ కౌలురైతులు, పీఎం కిసాన్ ప్లాన్లో ఉన్న వారు అర్హుల న్నారు. విడతల వారిగా కేంద్రభాగంరాష్ట్రభాగం మొత్తంగా :1వరు.2,000, రు. 5,000, రు.7,000 2వరు. 2,000, 85,0007,000, 3వ2,000, రు. 4,000రు. 6,000 వెరసి మొత్తం రు.6,000, రు.14,000 రు.20,000 రాష్ట్రం మొత్తం మీద 46.86 లక్షల మంది అర్హులైన రైతులకు ఈ సహాయం అందుతోంది. కేంద్రం రు.831.53 కోట్లు, రాష్ట్రం రు.2,343 కోట్లు వెరసి రు.3174.53 కోట్ల రూపాయల పంపిణీకి శ్రీకారం చుట్టింది.ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 6.62 కోట్ల రూపాయల మెగా చెక్కును ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఆర్‌డిఓ కేశవ నాయుడు
- యువతకు నషాముక్త భారత్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం




**అనంతపురం ఆగస్టు 2 మనంన్యూస్** : యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, నిగమా ఫౌండేషన్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణదేవరాయ మీటింగ్ హాల్ నందు యువత కు నషా ముక్త భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరివర్తన్ అనే కార్యక్రమం పై యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మరియు ఆర్.డీ.ఓ కేశవ నాయుడు, నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు వి. మంజుల వెంకటేష్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, కాత్యాయని హాస్పిటల్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గరుగు బాలాజీ, పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిథులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో యువత అందరూ మొబైల్ ఫోన్ మరియు ఇంటర్నెట్ కు బానిసై బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు. అలాగే యువత ప్రతి చిన్న విషయాలకు మానసిక, శారీరక ఒత్తిడికి లోనై చిన్న చిన్న వయసులోనే ఆత్మహత్యలను చేసుకుంటారు అని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల యందు ప్రాజెక్ట్ పరివర్తన మార్పు కోసం పిలుపు అనే నినాదంతో యువతకు నషాముక్త భారత్ పై అనగా మాదక ద్రవ్యాల నివారణ, మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ వాడకంపై యువతకు విస్తృతంగా అవగాహన కల్పిస్తారు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నషా ముక్త భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరివర్తన యొక్క కర పత్రాలను ఆవిష్కరించి. అలాగే ఉత్తమ సేవలు అందించిన స్వచంధ సంస్థలకు నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాప్ టాప్ లను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వంచే జారీ చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్ర మంలో నిగమా ఫౌండేషన్ సభ్యులు భరణి రాము, పవన్ ఆచారి , రామకృష్ణ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అంబరీష్, నాగేంద్ర, మహేంద్ర ధోని , కార్తీక్, ప్రవీణ్ నాయక్, మరియు సాయిబాబా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా అంజన్నను దర్శించుకున్న విప్ కాలవ

**బొమ్మనహాల్ ఆగష్టు 2 మనంన్యూస్** : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలోఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామిని శ్రావణమాసంలో భాగంగా రెండవ శనివారం కావడంతో కుటుంబ సమేతంగా వచ్చి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారినిదర్శించుకున్నారు.ఈసందర్భంగాస్వామివారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ఆలయఅర్చకులువిప్‌కాలువకు పూలమాలతో సత్కరించారు. అంతకుమునుపే ఆ గ్రామ టిడిపి నాయకులు విప్ కాలవకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సేవకు అంకితం - ఆలూరు కుటుంబం ఆదర్శం

- పుట్టినరోజు కాదు స్ఫూర్తిదాయక సేవా దినం
- జన్మదిన వేడుకకు ఒక కొత్త నిర్వచనం
- సేవతో సంతోషం
- ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి దంపతులు



**గార్లదిన్నె ఆగష్టు 2 మనంన్యూస్:** గత పది సంవత్సరాలుగా మా కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజును జరుపుకునే ప్రతి సంవత్సరం మేము ఆనందాన్ని కాకుండా సేవ, కరుణ, బాధ్యత అనే విలువలతో నిండిన దారిలో ముందుకెళ్తూ వచ్చామని ఆలూరు దంపతులు ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ప్రతి సంవత్సరం ఆలూరు ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టి, ఆరోగ్య రంగం, పర్యావరణ పరిరక్షణ, పేదలకు మద్దతు, వృద్ధుల ఆదరణ వంటి అంశాల్లో అందరిని చేరువయ్యే ప్రయత్నం చేశామన్నారు.ఈ ఏడాది (2025) మరింత బాధ్యతతో మూడు ముఖ్యమైన సేవా కార్యక్రమాలను చేపట్టాం: భారత సైన్యానికి రూ.10,00,000 (పది లక్షలు) విరాళం – దేశ రక్షణలో నిలిచే మన జవాన్లకు గౌరవార్థం. బెంగళూరులోని బన్నర్గట్ట జూలో ఐదు జంతువులను దత్తత తీసుకుని రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం – వన్యప్రాణుల పరిరక్షణ కోసం.చెన్నకేశవ వృద్ధాశ్రమానికి రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం – 2024లో ప్రారంభించిన వార్షిక సహాయ ప్రతిజ్ఞలో భాగంగా.పదేళ్లుగా సేవా కార్యక్రమాలకు అంకితమవు తున్న ఆలూరు విరాట్ జన్మదినం 2025 సంవత్సరంలో – రూ.10 లక్షలు భారత సైన్యానికి, రూ.1 లక్ష బన్నర్గట్ట జూలో వన్యప్రాణుల దత్తత, రూ.1 లక్ష నార్పల మండలంలోని చెన్నకేశవ వృద్ధాశ్రమానికి 2024 సంవత్సరంలో – రూ.1 లక్ష చెన్నకేశవ వృద్ధాశ్రమానికి (వార్షిక సహాయ ప్రారంభం)2023 సంవత్సరంలో – రూ.3.5 లక్షలు ఆర్డీటీ దివ్యాంగుల పాఠశాలకు (రెండు నెలల ఎమ్మెల్యే జీతం) 2022 సంవత్సరంలో – రూ.2 లక్షలు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుల బంధువుల కోసం షెడ్ ఏర్పాటు.2021 సంవత్సరంలో – రూ.10 లక్షలు నార్పల పీహెచ్సీ స్కానింగ్ మిషన్ – గ్రామీణ గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు2020 సంవత్సరంలో రూ.50 లక్షలు కోవిడ్ కేర్ సెంటర్ ఏ ఎస్ ఆర్ ఐ టి, సింగనమల (60 పడకలు, ఆక్సిజన్, పీపీఈ కిట్లు, ఆహారం, అంబులెన్స్, టెలీమెడిసిన్ 2019 సంవత్సరంలో – రూ.10 లక్షలు నీర్జంపల్లి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా దత్తత (వాటర్ ప్లాంట్, త్రాగునీటి సదుపాయం, మొక్కలు)2018 సంవత్సరంలో – రూ.10 లక్షలు ఈస్ట్ నరసాపురం, రోటరీపురంలో రెండు వాటర్ ప్లాంట్లు, రూ.10 లక్షలు సింగనమల నియోజకవర్గానికి ఉచిత అంబులెన్స్ సేవ 2017 సంవత్సరంలో – రూ.5 లక్షలు ఎస్ఆర్ఐటి కళాశాలలో బర్డ్ పార్క్ –అరుదైన పక్షులపై అవగాహన పెంపొందించేందుకు2016 సంవ త్సరంలో – రూ.5 లక్షలు రోటరీపురం, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు ఈ ప్రయాణం ఒక చిన్న ఆలోచనగా మొదలై ఇప్పుడు మా కుమారుడిలో కరుణ,కృతజ్ఞత, బాధ్యత వంటి విలువలను పెంపొందించే దీర్ఘకాలిక జీవనపాఠంగా మారింది.ఈ సేవా యాత్రలో మా కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు తెలిపారు.మీ అందరి ఆశీర్వాదం తమ కుమారుడు ఆలూరు విరాట్‌పై ఉండాలని కోరారు.



# డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు

ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి



**అగళి,ఆగస్టు01 మనంన్యూస్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆదేశాలతో సూపర్వైజర్ లీలావతి, కసాపురం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి ఆధ్వర్యంలో రామనపల్లి పంచాయతీలో గల కసాపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల ప్రాముఖ్యతను తెలియ చేస్తూ తల్లులు,గర్భవతులు, బాలింతలు కు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ తల్లుల సమావేశంలో తల్లులకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి,తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము కాన్సర్ రాదు. గర్భసంచి త్వరగా యదాస్థితికి వస్తుంది.తల్లి బిడ్డ మధ్య అనుబంధం పెరుగుతుంది వంటి విషయాలు తెలియ చేశారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఆశాకార్యకర్త అంగన్వాడీ కార్యకర్త తిమ్మక్క సహాయకురాలు లక్ష్మమ్మ గర్భవతులు చిన్నారులు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. అనంతరం పిల్లల చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగింది

# నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కారం



**రాప్తాడు, ఆగస్టు 2 , మనంన్యూస్:** గ్రామీణుల సమస్యలు నిర్ణీత సమయం లో పరిష్కరిస్తామని తెదేపా మండలం పార్టీ కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శనివారం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవులో స్థానికుల సమస్యల పరిష్కారం కోసం మీ సమస్య -మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి సూచనల మేరకు సమావేశం ఏర్పాటు చేశామ న్నారు. స్థానికులు విన్నవించిన సమస్యలు వెంటనే పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో సామాజిక పింఛన్లకు, పక్కా గృహాలుకు,గ్యాస్ నగదు కోసం, భూ సమస్యలు, రేషన్ కార్డులకు, తల్లికి వందనకు, ఉపాధి హామీకి 110 అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల గోపాల్, మార్కెట్ యార్డు వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయినాథ్ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు జాఫర్, భోగినేపల్లి రాము, ఫీల్డ్ అసిస్టెంట్లు,, స్టోర్ డీలర్లు, వీఆర్వోలు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి



**కుందుర్పి, ఆగస్టు 02,మనం న్యూస్:** మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామానికి చెందిన వలస మూర్తి కుమారుడు రోహిత్ వయస్సు 20 సంవత్సరాలు, తమిళనాడు రాష్ట్రంలోని మధురై ఇంజనీరింగ్ విద్య మూడవ సంవత్సరం అభ్యసిస్తుండేవారు. గత సంవత్సరం తమ కళాశాల నుండి నేషనల్ స్థాయి రెజ్లింగ్ ఆటలులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించారు. కళాశాల ముగించుకొని, రోహిత్ తన మిత్రుడు కార్తీక్ తో కలసి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొనడంతో రోహిత్, కార్తీక్ ఘటన స్థలంలోని మరణించారు. ఒక్కసారిగా ఆ గ్రామంలో ఈ వార్త విని తల్లిదండ్రులు గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# కళాకారుల్లో సామాజిక చైతన్యం తెచ్చేందుకే నాటకాలు

**– కళామతల్లి ముద్దుబిడ్డ "బళ్లారి రాఘవ – జయంతి సభలో ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 02 మనంన్యూస్ :**
నాటక పితామహుడు బళ్లారి రాఘవ కళామతల్లి ముద్దుబిడ్డ అని ఆయన జీవితం తెలుగు జాతికి మణిహారమంటూ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారా యణ శర్మకొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ 145వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్డ్ కలెక్టర్ హాజరై బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డిఆర్డీ మలోలా, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, సమాచార శాఖడిఐపిఆర్ఓ బాలకొండయ్య, డి ఈ ఓ..ప్రసాద్ బాబు,కలెక్టరేట్ఏ.వో.అలెగ్జాండర్వివిధ సంస్థల ప్రతినిధులు,పలువురుకళాకారులు పాల్గొనినివాళులు అర్పించారు. శాఖలకు చెందిన అధికారులు, వివిధ కళా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బంది తదితరులు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం తెలుగు కళామ తల్లి ముద్దుబిడ్డల్లోమన అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన బళ్లారి రాఘవ ఒకరని అన్నారు. తనదైన శైలిలో నాటకరంగానికి వన్నె తెచ్చిన మహానటుడని పేర్కొన్నారు. సాహిత్యం, నటన ప్రతిభాపాటవాలు బళ్లారి రాఘవకు బాల్యం నుంచే అలవడ్డాయన్నారు. అంతేగాక బళ్లారి రాఘవ సామాజిక సంస్కర్త అని వీరి జీవితం నేటి సమాజంలోని ప్రతిఒక్కరికి ఎంతో ఆదర్శవంత మైనదనిఅన్నారు.1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా తాడిపత్రిలో శేషమ్మ మరియు నరసింహ చార్యులు అనే పుణ్య దంపతులకు జన్మించారని అయితే బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరుచుకోవడం వలన బళ్లారి రాఘవగా ప్రసిద్ధులయ్యారని పేర్కొన్నారు.మద్రాసులో న్యాయవాద వృత్తిని ప్రారంభించిన ఆయన అనతి కాలంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతులను సంపాదించి సామాజిక సేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవారన్నారు. అలాగే బళ్లారిలో షేక్స్పియర్ క్లబ్ ను ప్రారంభించి పలు నాటకాలు ప్రదర్శించి ప్రజల నుంచి మన్ననలు పొందారన్నారు. వీరి ప్రజ్ఞా పతవాలను గుర్తించి అప్పటి ఆంగ్ల ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానిమించడమే కాకుండా లాల్ బహుదూర్ అనే బిరుదుతో సత్కరించినట్లు ఇన్చార్జి కలెక్టర్ గుర్తు చేశారు. అత్యంత ధనవంతుడైనప్పటికి నిరాడంబర జీవితాన్ని గడిపిన గొప్ప వ్యక్తి బళ్లారి రాఘవ అని తెలిపారు. ఇలాంటి మహనీయుని జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో శుభపరిణామం హర్షించ దగ్గ విషయమని అన్నారు. కళలను, కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కళాకారులను గౌరవించడం మనందరి కర్తవ్యం అన్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, జార్జిబెర్నార్డ్ షా, మహాకవి శ్రీశ్రీ లాంటి ఎందరో మహానుభావులు వీరి నాటకాల ప్రదర్శన పట్ల ఆకర్షితులయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా బళ్లారి రాఘవ మహిళలను నాటకరంగస్థలం అభినయించటానికి ప్రోత్సహించారని తెలిపారు.నాటక పితామహుడు బళ్లారి రాఘవ... అని డిఆర్ మలోలా తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన సహజ నటుడని, ఎంతోమంది కళాకారులను తీర్చి దిద్దిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నాటకాలు, ఉద్యమాలు, సినీ రంగంలోను తనదైన నటనతో జిల్లా ఖ్యాతిని చాటిన బళ్ళారి రాఘవ పేరుమీద కళాకారులకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు నెలకొల్పడం నాటక రంగానికి అయన చేసిన సేవలే నిదర్శనమన్నారు. చరిత్రలో బళ్ళారి రాఘవ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా మహిళలను నాటక రంగంలో ప్రోత్సహించిన గొప్ప మహనీయులని, అద్భుత నటనతో ప్రజలు మరియు కళాకారుల్లో సామాజిక చైతన్యం కలిగిస్తూ నాటకాలను బళ్లారి రాఘవ ప్రోత్సహించాన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తి మన జిల్లా వాసులుకావడం మనందరికీ ఎంతో గర్వకారణమని డిఆర్ కొనియాడారు.ఒక సందర్భంలో బళ్లారి రాఘవ స్ఫూర్తితో తాను కూడా ఒక నాటకం వేశానని గతంలో బాల కార్మికవ్యవస్థ నిర్మూలలపై తాను వేసి నాటకం ఫలితంగా విద్యార్థుల్లో తద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలను బ్రిడ్జి పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నాటకరంగాన్ని ఆదరించవలసిన అవసరం ఉందన్నారు. సామాజిక మార్పుకు నాంది నాటక రంగమని డిఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా కళలను కళాకారులను ప్రోత్సహించే దిశగా తమ వంతుగా కృషి చేస్తామని డిఆర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండ్ లు యోగేశ్వరి దేవి, రియాజ్ కళా సంస్థ ప్రతినిధి మైకేల్ బాబు పాల్గొన్నారు.

# వానవోలులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు....అమృతానికి మారుపేరు తల్లిపాలు

**– సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మీ – బాల్య వివాహ నిర్మూలనపై బాలికలకు అవగాహన సదస్సు**

**– పరిస్థితులు ఎలాంటివి అయినా బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవు – మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప**



**గోరంట్ల ఆగస్టు 2 మనం న్యూస్ :** ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమందేపల్లిప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మీ అధ్యక్షతన ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. .ఈ సమావేశం లో సిడిపిఓ తల్లి పాల పై గర్భవతులు, బాలింతలకు , తల్లులకు అవగాహన కల్పించారు. తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమైనవి .బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని . బిడ్డకు కావలసిన అన్ని పోషక పదార్థాలు తల్లి పాలలో మాత్రమే వున్నాయని,.6 నెలలు బిడ్డకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి . బిడ్డకు 2 సంవత్సరాలు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో భాగంగా వానవోలు హై స్కూల్ లో బాల్యవివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప హాజరయ్యారు.ఈ సమావేశంలో బాల్య వివాహ నిర్మూలనపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ పరిస్థితులు ఎలాంటివి అయినా బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని వీటిని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమల్లోకి తెచ్చాయని,అయినప్పటికీ తరచూ ఇవి ఎక్కడో ఒక చోట వెలుగు చూస్తున్నాయని, దీంతో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొందని, బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చట్టాలు చెబుతున్నాయని వీటిని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలులోకి వచ్చాయని పద్దెనిమిదేళ్లు నిండని బాలిక, లేదంటే 21 ఏళ్లు నిండక ముందే యువకుడు పెళ్లి చేసుకున్నట్లయితే ఇవి బాల్య వివాహాల కిందకు వస్తాయని, ఇలాంటి బాల్య వివాహాలు జీవో ఎంఎస్ 13, 2012 ప్రకారం నేరం. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలు చేసుకుంటే బాధ్యులైన వారు 2 ఏళ్లు జైలు శిక్ష, లేదా రూ. లక్ష జరిమానా, ప్రత్యేక సందర్భాల్లో రెండు శిక్షలను ఒకేసారి విధించే అవకాశం ఉందని,పేదరికం, అవిద్య, బాల్య వివాహాల నిర్మూలన చట్టంపై అవగాహన లేమి, నష్టాలు, సమస్యలపై చైతన్యం లేకపోవడం, ఆడపిల్లలు ఎక్కువగా ఉండి భారం దించుకోవాలని భావించడం కారణాలుగా నిలుస్తున్నాయి. వీటిలో ప్రేమ వివాహాలపై మోజుతో బాల, బాలికలు చెడు దారి పట్టకుండా తల్లి దండ్రులు ముందుగానే వివాహం చేయాలని నిర్ణయించుకోవడం. తదితరాలు 50 శాతం బాల్య వివాహాలకు కారణమని ఎంఈఓ తెలిపారు. అమ్మాయిలు ఒక లక్ష్యం పెట్టుకొని బాగా చదువుకోవాలని ,మంచి స్థాయికి చేరుకోవాలని పిలుపునిస్తూ...అలాగే బాలల చట్టాలు , ఫోక్సో చట్టం మరియు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఐసిపిఎస్ కౌన్సిలర్ శివలత,ఎమ్మెల్యే హెచ్ పి, అంగన్వాడి టీచర్లు జ్యోతి , శోభ, నాగలక్ష్మి అంగన్వాడి సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం కిసాన్,అన్నదాతా సుఖీభవ నిధులు విడుదల

### రైతుల కళ్ళలో ఆనందం



అగళి,ఆగస్టు 02 మనంన్యూస్ : పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనందం వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి 2.వేలు మరియు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా 5000 రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శనివారం విడుదల చేశి రైతుల ఖాతాలో జమ చేశారు. అందులో అగలి మండలంలోని 5747 మంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి మరియు అన్నదాత సుఖీభవ మొత్తం3 కోట్ల79 లక్షల 43 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని సచివాలయ కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సందర్భంగా ప్రసార మాధ్యమాల ద్వారా లైవ్‌లో సచివాలయ సిబ్బంది రైతులతో కలిసి వీక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



రాప్తాడు, ఆగస్టు 2, మనంన్యూస్: రాప్తాడు మండలం ప్రసన్నాయ పల్లి పంచాయతీలో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయంలో అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు తెదేపా మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి సూచించారు. శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఇంచార్జ్ మాట్లాడుతూ రాప్తాడు మండల ప్రజలు అవసరాల నిమిత్తం ఎమ్మెల్యే పరిటాల సునీత నిర్మాణ పనుల కోసం రూ.రెండు కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న అరుణ్ కుమార్

అమడగూరు ఆగస్టు 2 మనంన్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండలం గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి కూడలిలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు ఓడిసి వాస్తవ్యులు (వీరబ్రహ్మేంద్ర స్వామి జ్యువెలరీ) శంకరాచారి ప్రమీల ద్వితీయ కుమారుడు అరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అలాగే చంద్రశేఖర్ (బావ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ తండ్రి మాట్లాడుతూ ఆశ్రమానికి ఏ లోటుపాట్లు లేకుండా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఆశ్రమ నిర్వాహకురాల అరుణ జ్యోతి మాట్లాడుతూ అరుణ్ కుమార్‌కి పుట్టినరోజు శుభాకాం క్షలు తెలుపుతూ వారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఆశ్రమం తరపున వృద్ధుల తరపున తెలియజేశారు.



## మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం

- ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం
- ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము ధైర్యం మా ప్రభుత్వానికి ఉంది
- తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న



బెలుగుప్ప ఆగస్టు 2 మనం న్యూస్ : మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను నెరవేర్చే, దమ్ము, ధైర్యం మా ప్రభుత్వానికి ఉందని, కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామంటూ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అదే విధంగా ఎంపీపీ పెద్దన్నలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అదే విధంగా ఎంపీపీ పెద్దనలు ముఖ్యఅతిథిగా హాజరైనారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం నందు వ్యవసాయ అధికారి పృధ్వి, తాసిల్దార్ అనిల్ కుమార్, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ కంచి రాముడు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వరప్ప, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి బెలుగుప్ప మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మలదిన్నె వెంకటరామిరెడ్డి, కలేకుర్తి ధనుంజయ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ప్రతి సంవత్సరం 20,000 అందిస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నో అప్పులు పెట్టి పోయిందని ఆ తర్వాత వచ్చిన తమ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కష్టపడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ముఖ్యంగా రైతుల కోసం తమ ప్రభుత్వం ఎన్నో సహాయ సహకారాలు అందించాలని ఉండగా గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవి నెరవేర్చక పోయామని వారు అన్నారు. గత వైయస్సార్ సిపి ప్రభుత్వంలో రైతులకు డ్రిప్పులు గాని, అదేవిధంగా స్ప్రింక్లర్ గాని అందించలేదని, అంతేకాకుండా చిన్న, సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకాన్ని అందించలేదని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎస్సీ ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీతో డిప్ ను అందిస్తుందన్నారు. అదేవిధంగా ఇతర కులాల వారికి 90 శాతం శాతం సబ్సిడీతో డ్రిప్పును ,అదేవిధంగా స్పింకర్ లను,అందిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఐదు రకాల లోపు ఉన్న రైతులకు తమ ప్రభుత్వం 18 రకాల పండ్ల మొక్కలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## న్యాయ సేవా సమితి జాగృతి ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు అవగాహన కార్యక్రమం

హిందూపురం ఆగస్టు 02 (మనం న్యూస్) : హిందూపురం పట్టణం పరిగి బస్టాండులో చిరు వ్యాపారులకు హిందూపురం న్యాయ సేవా సమితి జాగృతి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూపురం న్యాయ సేవా సమితి ఛైర్మెన్ కంపెల్ల శైలజ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ ప్యారా లీగల్ అడ్వకేట్ నవేర రెహమాన్, పియల్ వీలు మార్గదర్శి మాళప్ప, శశి కుమార్, చంద్ర కాంత్ చిరు వ్యాపారులకు పలు సూచనలు చేశారు.వీధి





వ్యాపారులకు వారి హక్కులు, చట్టపరమైన మద్దతు మరియు ప్రభుత్వ పథకాలు, నిధులు గురించి అవగాహనకల్పించారు.వీధివ్యాపారుల అవగాహన కోసం వీధి వ్యాపారుల చట్టం (2014)ఈ చట్టం జీవనోపాధిని రక్షించడానికి మరియు వీధి వ్యాపారాలను నియంత్రించడానికి రూపొందించ బడిందని తెలిపారు. వీధి వ్యాపా రులకు ఈ చట్టం గురించి మరియు వారి హక్కుల గురించి అవగాహన కల్పించారు.వీధి వ్యాపారుల కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారు తమ హక్కుల గురించి, ప్రభుత్వ పథకాల గురించి మరియు వారి వ్యాపారాలను ఎలా మెరుగుపరచుకోవాలో తెలియపరచారు. ఉచిత న్యాయ సలహాలు గురించి కూడా వివరించారు ఈ కార్యక్రమంలో జరి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సేవలలో కూటమి ప్రభుత్వం



హిందూపురం ఆగస్టు 02 (మనంన్యూస్) : హిందూపురం పట్టణంలోని యంజీయం ఉన్నత పాఠశాల ఆవరణంలో గల భవిత కేంద్రంలో శనివారం మెడికల్ క్యాంప్ ఎంఈఓ ఏ హెచ్ గంగప్ప ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్‌హాజరైమాట్లాడుతూమెడికల్‌క్యాంపులోపరీక్ష చేయబడిన విద్యార్థులకు జనవరి నెలలో వివిధ ఉపకరణాలు వస్తాయని తెలిపారు. ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా అనేక మంది విద్యార్థులకు ఆపరేషన్ చేయించి మాటలు రాని వాళ్లకు మాటలు వచ్చాయని, వ్రాయడం రాని వాళ్ళు రాస్తున్నారని ఫిజియోథెరపీ ద్వారా పిల్లలు నడుస్తున్నారని తెలి పారు. అలెస్కో ఆనందబాబు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో వివిధ కార్యక్రమాల గురించి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం,పరిగి,లేపాక్షి, చిల మత్తూరు మండలాల విభిన్న ప్రతిభావంతులు 6 నుండి 18 సంవత్సరాల వయస్సు విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలు చేయించుకున్న తర్వాత అర్హత గల విద్యార్థులకు వీల్ చైర్స్, సిపి చైర్లు ఇతర ఉపకరణములు అందించబడతా యని తెలిపారు. ఎంఈఓ-2ప్రసన్నలక్ష్మీహెడ్‌మాస్టర్‌రంగనాయకులు, సూర్య నారాయణ,హిందూపురం ఎం ఆర్ సి సిబ్బంది సిఆర్‌యంటిలు తది తరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

- రేపు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 02 మనంన్యూస్ : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఏపీ. గవర్నమెంట్. ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్‌సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 04వ తేదీన కలెక్టరేట్‌లోప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : ఈనెల 04వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాల న్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్యపరిష్కారమైనప్పుడుఫోన్‌కిమెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసు కోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్‌మీరుఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నా మన్నారు. అర్జీఇచ్చేటప్పుడుదానికిరికరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు.రీపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకు రావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీర్పి గ్రామంలో కొత్త పింఛన్లు పంపిణీ



**బెలుగుప్ప ఆగస్టు 2 మనంన్యూస్** : సీర్పి గ్రామంలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాద్రి పల్లి సునీల్, రాశినేని జగదీష్, శీర్తి గ్రామానికి చెందిన స్టోర్ డీలర్ శశి తదితరులు ఈకార్యక్రమానికిహాజరయ్యారు. ఈసందర్భంగా స్టోర్ డీలర్ శశి మాట్లాడుతూ తమతెలుగుదేశంప్రభుత్వంఅర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను మంజూరు చేస్తుందనిఆయనతెలిపారు. అంతేకాకుండా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అర్హులైనప్రతిఒక్కరికిపెన్షన్లనుమంజూరుచేయడానికికృషి చేస్తున్నారన్నారు.


## హనిమిరెడ్డిపల్లిలో తల్లి పాల వారోత్సవాలు




**బెలుగుప్ప ఆగస్టు 2 మనంన్యూస్**: 100 పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తల్లిపాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం వుంటుంది అని పుట్టిన అరగంట లోపు పాలు పట్టాలని బిడ్డకు ముర్రూ పాలు మొదటి టీకా 6 నెలలు వరకూ తల్లి పాలు కొనసా గించాలి. ఇతరపానీయాలుతగించకూడదు. గర్భిణీబాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి. ఏఎన్ఎం పార్వతి. మహిళా పోలీసు పావని అంగన్వాడీ కార్యర్తలు. ఆశ పాల్గొన్నారు

## కసాపురంలో డ్రోన్ల ద్వారా నిఘా...

పటిష్ట బందోబస్తు చర్యలులో భాగంగా డ్రోన్లు ఎగురవేసిన పోలీసులు



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 2 మనంన్యూస్** : జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రాల లో ఒకటైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాస్థానంలో శ్రావణమాసం రెండవ శనివారం కావడంతో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా డ్రోన్ లు ఎగురవేసి బందోబస్తు మరియు భక్తుల తాకిడిని సమీక్షించి తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు. జేబు దొంగలు, ఈవ్ టీజర్లు, అకతాయిలపై ప్రత్యేక నిఘా కొనసాగించారు



# కౌమార్యం అత్యంత అమూల్యమైన దశ

– బాల్య వివాహారహిత సమాజమే మన ధ్యేయం – ఐసీడీఎస్ సూపర్వైజర్ కొండసాని రజిత



**కొత్తచెరువు ఆగస్టు 2 మనం న్యూస్ :** తమకడుపునపుట్టినబిడ్డలను తల్లి ఎంత జాగ్రత్తగా, కంటికి రెప్పలా చూసుకుంటుందో మొక్కలను కూడా అంతే జాగ్రత్తగా సంరక్షించుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ కొండసాని రజిత అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కొత్తచెరువు మండలం బండ్ల పల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. న్యూ బా బేబీ ఇంటి వద్ద శుక్రవారం నిర్వహించిన ప్లాంటేషన్ కార్యక్రమానికి సూపర్వైజర్ కొండసాని రజిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యం పెరిగిపోతోందని, దీని వల్ల అనేక రకాల ప్రాణాంతక వ్యాధులు ప్రబలిపోతున్నాయని తెలిపారు. ఈ పరిణామాలు మానవాళి పాలిట ప్రాణాంతకంగా మారాయని ఆందోళన వ్యక్తం చేసారు. సమీప భవిష్యత్ లో స్వచ్ఛమైన ఆక్సిజన్ అందకుండాపోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల నుంచి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క చొప్పున నాటి సంరక్షించాలని ఆమె కోరారు. అనంతరం తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాపించాలని, అప్పుడే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు అనంతం బండపల్లి ఉన్నత పాఠశాలలో కిషోర బాలికలకు చైల్డ్ మ్యారేజ్, చిల్డ్రన్ రైట్స్, చైల్డ్ లేబర్ గురించి అవగాహన కల్పించారు. బాల్యంతో పాటు కౌమార్య దశ చాలా అమూల్యమైనది ఈ వయస్సులో వారికి విలువలతో కూడిన విద్య, మంచి పౌష్టికాహారం అవసరమని తెలియజేశారు బాల్య వివాహాలు చేయడం నేరమని వాటి వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారవుతుందన్నారు. బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సోషల్ వర్కర్ వనజాక్షి,ఎమ్ ఎల్ హెచ్ పి ,యమ్ యస్ కె సలీమా,ఉన్నత పాఠశాల టీచర్లు ,అంగన్వాడీ వర్కర్లు కృష్ణ కుమారి, సుబ్బమ్మ , శ్రావణి, నిర్మల, సాయి లీల,లలిత,భారతి, ఆశా వర్కర్ తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఏ బాలికల కమిటీ ఎన్నిక

**పెనుకొండ ఆగస్టు 2 మనం న్యూస్ :** పట్టణంలోని సత్యసాయి జూనియర్ కళాశాలలో శనివారం ఏఐఎస్ఏ బాలికల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు శివకుమార్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకురాలు కన్యాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల మీద,ఆడపిల్లలమీదజరుగుతున్న అఘాయిత్యాలు మహిళల మీద జరుగుతున్న దాడుల దృష్ట్యా , కళాశాలలో జరిగే అవినీతి కార్యకలాపాలపై పెనుకొండ వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని విద్యార్థినులకు సూచించారు. నూతనంగా కమిటీని విద్యార్థులతో ఓటింగ్ పద్ధతిలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షబానా,కార్యదర్శిగా కీర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేయా లను 51 మందితోబాలికల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనిల్,పునీత్,మండల అధ్యక్షులు గణేష్,ప్రభాస్పాల్గొన్నారు.



# తల్లిపాలు శిశువుకు...అమృతంతో సమానం

ఐసిడిస్ సూపర్ వైజార్ గంగాదేవి



**ఆమడగురు, ఆగస్టు 2 మనం న్యూస్ :** తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని ఇవే బిడ్డకు శ్రీరామ రక్షా అని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పూలుకుంటపల్లిలో తల్లిపాల వరోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలిత పులుకుంటపల్లి గ్రామంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ఓ అమృతంలా పనిచేస్తుందని ఆమె తెలిపారు. బిడ్డ పుట్టినప్పటినుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు మొదటివారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటున్నా మని ఆమె గుర్తు చేశారు. నవజాతి శిశువులు సరైన ఎదుగుదల పట్ల తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ప్రస్తుతం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేని పరిస్థితి నెలకొంది అన్నారు. అందుకే తల్లిపాల విశిష్టతను గర్భవతుల , బాలింతలకు తెలిపేందుకు ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడు రోజులపాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆధునిక సమాజంలో చాలామంది తల్లులు బిడ్డలకు తల్లిపాలు పట్టడం లేదని కొంతమంది ఉద్యోగస్తులు , తమ బిజీ లైఫ్ లో కొంతమంది సౌందర్యం తగ్గుతుందని భావనతో అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారని తెలిపారు. ఈ అలవాటు శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ పరిస్థితులలో శిశువులకు పట్టాల్సిన అవసర వాటి వల్ల కలిగే ప్రయోజనాలు పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అశ్వనమ్మ, సునీత, లక్ష్మీ దేవమ్మ, సుగుణ, సుధా, అరుణ జ్యోతి, బిబి, నిర్మల చిన్నారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు

# కూటమి నాయకులు గూండాగిరి చేయడం హేయమైన చర్య

– డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ఖండన

**హిందూపురం ఆగస్టు 02 (మనం న్యూస్)** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో కూటమి నాయకులు గూండా గిరి చేయడం హేయమైన చర్య యని డిసిసి అధ్య క్షులు యం.యచ్. ఇనాయతుల్లా పేర్కొన్నారు. శనివారం ఆయనతో పాటు యం.ఇ.కిఫాయ తుల్లాతో కలసి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల వ్యవస్థలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని భారత రాజ్యాంగంలో పొందపరిచి చట్టాలను మరిచి కూటమి నాయకులు ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ వేయడానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం చాలా దారుణం అని అన్నారు. ఇది అప్రజాస్వామిక చర్యగా అభివర్ణించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పై పలమనేరు నియోజకవర్గం బి వి ఎం శివశంకర్, కుప్పం నియోజకవర్గం గోపి గార్లపై జరిగినటువంటి హింసాత్మక దాడిని ఖండిస్తూ శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఎంపిటిసి ఎన్నికలకు నామినేషన్ వేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళుతుండగా అడ్డగించిన టిడిపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్లను ధ్వంసం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల నామినేషన్ పత్రాలను వేయనీయకుండా అడ్డగించి వారిని హింసాపూర్వకంగా దాడి చేసి రక్తపు గాయాలు చేసి బెదిరించి అడ్డగించారు. ఈ దౌర్జన్యంపై కూటమి ప్రభుత్వము ఆగడాలను ఆపమని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకుల మీద జరిగినటువంటి కూటమి పార్టీ నాయకుల నీచపు దాడిని ఖండిస్తూన్నామని హెచ్చరించారు. హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, వారిపై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసనలు తెలియజేస్తామని ఈ సంధర్భంగా వారు హెచ్చరించారు.




## ఒంటరి మహిళకు కుట్టుమిషన్ పంపిణీ



**కొత్తచెరువు ఆగస్టు 2 మనంన్యూస్ :** కొత్తచెరువు మండలంలో నాగిరెడ్డిపల్లి బ్రహ్మంగారి గుడి దగ్గర గుడిసెల్లో నివాసముంటున్న నిరుపేద కుటుంబం చెందిన మహిళ. ఈమెకు ముగ్గురు ఆడబిడ్డలు. ప్లాస్టిక్ డ్రమ్ములు అమ్ము కుంటూ హుస్సేన్ బి పిల్లల్ని పోషించు కోవడానికి కుటుంబం పరిస్థితికి ఇబ్బందిగా ఉంది. ఈ విషయం ఖిద్మత్ ఎఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షామీర్ దృష్టికి రావడంతో... తక్షణమే స్పందించి,పుట్టపర్తి నియోజకవర్గం ఏమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదిన సందర్భంగా...కుట్టు మిషన్ ను కొత్తచెరువు యస్ ఐ మారుతి శంకర్ సకు అందించారు ఈ కార్యక్రమంలో కుంటిమద్ది రామంజి, గోపి, మెకానిక్ శిక్ష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



**అమడగూరు ఆగస్టు 2 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చిన్నగానపల్లి అమడగూరు మెయిన్ రోడ్డు నందు వాహనాలతనిఖీలోభాగంగాస్థానికమండలయస్ఐ ప్రదీప్ రాజ్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని .శనివారం సాయంత్రం వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు హెల్మెట్, ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని,కారు డ్రైవర్లు ఇతర వాహనాల డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకొని తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తేప్రమాదాలనుఅరికట్టవచ్చునని తెలిపారు.అలాగే హెల్మెట్ వాడకంపై పలుసూచనలు చేశారు. హెల్మెట్ ధరించని వారికి వెయ్యి రూపాయల వరకు జరిమాన విధించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుధాకర్, రాధాకృష్ణగౌడ, సురేంద్ర,భాస్కర్,రత్నాకర్ పాల్గొన్నారు.



పామిడి ఆగస్టు 2 మనం న్యూస్ : స్థానిక మండల పరిధిలోని కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు రైతులు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న అన్న దాత సుఖిభవ,పి ఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు విడుదలకు శ్రీకారం చుట్టినందుకు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి ముఖ్యచంద్రబాబు నాయుడు కు పాలాభిషేకం చేశారు,

## తొండపాడు గ్రామంలో పోలీసులు కార్డాన్ సెర్చ్

**గుత్తి రూరల్ ఆగస్టు 02 మనం న్యూస్:** గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో శనివారం సిఐ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో కార్డాన్, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌడీ షీటర్లు మరియు సమస్యాత్మక వ్యాపారుల ఇళ్లను తనిఖీలు నిర్వహించామని, బెల్టు షాపులపై దాడులు నిర్వహించి,ఇద్దరు నిందితుల నుండి 17 ఏపీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం గ్రామంలో ఒక బహిరంగ సభను నిర్వహించి సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించామనీ, నీకు అవసరమైతే అత్యవసరంగా డయల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే మేము తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్నేహం - జీవితానికి వెలకట్టలేని నిధి

ఫ్రెండ్‌షిప్ డే గురించి మనం న్యూస్ ప్రత్యేక కథనం




**గార్లదిన్నె ఆగస్టు 2 మనంన్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా జూలై 30ను అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటారు. అయితే మనదేశంలో మాత్రం ఆగస్టు తొలి ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేగా జరుపుకోవడం పరిపాటి. ఇది మన జీవన ప్రయాణంలో తోడుగా నిలిచే స్నేహితుల్ని గుర్తు చేసుకునే అపురూప సందర్భం. స్వార్థంతో నిండిన యుగంలో – ఓ మంచి మిత్రుడి సాంత్వన గొప్ప వరం:ఈ పోటీ ప్రపంచంలో మానవ సంబంధాలు అన్నీ స్వార్థంలో చిక్కుకుపోయి పోయి, లాభ నష్టాల లెక్కలతో నడుస్తున్న ఈ రోజుల్లో...ఎలాంటి రక్త సంబంధం లేకున్నా, నీ బాధలో నీతో ఉండే, నీ విజయాల్లో నిజంగా సంతోషించే, నీ బలహీనతలను గుర్తించి మార్గనిర్దేశం చేసే వ్యక్తి అతనే నిజమైన స్నేహితుడు.. నీకు జీవితంలో ఎన్ని పరిచయాలున్నా.నిన్ను అర్థం చేసుకునే ఒక్క పరిచయమే నీ జీవితానికి వెలుగునిస్తుంది అలాంటి పరిచయమే స్నేహం స్నేహం అంటే మాటలు కాదు నమ్మకం నిబద్ధత: నిజమైన స్నేహితుడు అంటే, బాధల్లో నీతోఉండేవాడునీవిజయాన్ని నిస్వార్థంగా లేకుండా ఆనందించే వాడునీ బలహీనతల్ని బలంగా మార్చే మార్గదర్శి, నీ తప్పులను సూటిగా చెప్పగల ధైర్యవంతుడు, అటువంటి స్నేహితులే మన జీవితంలో అసలైన ఆస్తులు.చరిత్రలో నిలిచిన కొన్ని చిరస్మరణీయస్నేహాలు:కృష్ణుడుకుచేలుడిస్నేహం ఆపద్భాందవ స్నేహానికి ప్రతీకగా నిలుస్తుంది. రాముడు హనుమంతుడు బంధం , స్నేహం,భక్తి, నిబద్ధత, విశ్వాసానికి అద్దం పడుతుంది. కర్ణుడు ఎంత శక్తివంతుడు అయినా , ధర్మ బద్ధతః ఉన్న వాడు అయినా దుర్యోధనుడుతో స్నేహం చేయడం వలన చెడు స్నేహానికి గుర్తుగా నిలిచిపోయాడు, దీని ద్వారా నువ్వు ఎంత మంచివాడివి అయినా నీ చెడు స్నేహాల వలన నీ వ్యక్తిత్వం అంచనా వేయబడుతుంది అనేది తెలుస్తుంది . నేటి కాలంలో స్నేహంపై నమ్మకం ఎందుకు సన్నగిల్లుతుంది.. చాలా మంది స్వార్ధ ప్రయోజనాల కోసం చేసే స్నేహాలుతోటి మిత్రుల విజయాన్ని చూసి అసూయ పడే మిత్రులు, వారి బలహీనతలపై హేళన చేసే వారూ,అభివృద్ధికి స్నేహితుల ఉన్నతికి అడ్డుపడే తత్వం కలిగిన వారుఇలాంటి స్వార్ధపు స్నేహం, నమ్మక ద్రోహం వల్ల నేటి యువతలో స్నేహం పట్ల నమ్మకాన్ని దెబ్బతిస్తుంది . అలాంటి బంధాల నుంచి దూరంగా ఉండటం ఎంతో మంచిది. ఈ ఫ్రెండ్‌షిప్ డే రోజు నిన్ను నువ్వు ప్రశ్నించుకో ఎవరు నీ విజయాన్ని నిజంగా ఆనందిస్తారు? ఎవరు నీ బలాన్ని గుర్తించి ప్రోత్సహిస్తారు?ఎవరు నీ ఓటమిలోనూ నీ వెన్నంటే ఉంటారు? ఎవరు నిన్ను అవసరార్థం కోసం మాత్రమే వాడుకుంటున్నారు? ఈ ప్రశ్నలకు నిజాయితీగా నీకు సమాధానం తెలిస్తే నీవు నిజమైన బంధాలను, నిస్వార్థ స్నేహితులను గుర్తించగలవు వారితో నీ జీవిత ప్రయాణాన్ని కొనసాగించగలవు నువ్వు మంచి మిత్రుడిగా ఎలా ఉండాలి? నువ్వు మరొకరు జీవితంలో మంచి మిత్రుడిగా ఉండాలంటే మాటల్లో కాదు చేతల్లో నిబద్ధత చూపాలి విజయాల్లో, అపజయాల్లో అండగా ఉండాలి తప్పులు ఎత్తి చూపే ధైర్యం వుండాలి స్వార్థం లేకుండా విశ్వాసాన్ని నిలుపుకోవాలి నీకు నిజమైన స్నేహితుడు దొరికితే నీ జీవితం ఓ అందమైన ప్రయాణంగా మారుతుంది.అలాగే నీవు కూడా...ఎవరి జీవితంలో అయినా నిజమైన మిత్రుడిగా మారితే అది నీ జీవితానికే సార్థకత తీసుకువస్తుంది.నువ్వు గొప్ప స్నేహితుడివి కాకపోయినా చెడ్డ స్నేహితుడిగా మాత్రం మిగిలిపోకు నిస్వార్థ స్నేహితులందరికీ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు

జి. అజయ్ కుమార్



# జిల్లా ఎస్పీ ఆదేశాలతో రైళ్లలో తనిఖీలు

ఒడిస్సా నుండీ బెంగుళూరుకు అక్రమంగా తీసికెళ్తున్న 219 గంజాయి చాక్లెట్లు పట్టివేత... ఒకరి అరెస్టు

ఈ తనిఖీలలో పాల్గొన్న అనంతపురం త్రీటౌన్ పోలీసులు, ఈగల్ సెల్, జీఆర్పీ, రైల్వే పోలీసులు

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 2 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, జి ఆర్ పి ( గవర్నమెంట్ రైల్వే పోలీస్ ), మరియు రైల్వే పోలీస్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి) లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి మరియు గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులకు అప్పగించబడినవి. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నారు.గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.



# ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి బోర్డు ఏర్పాటు

పోలీసులకు అభినందనలు తెలిపిన కుల సంఘాల నాయకులు




**పెనుకొండ ఆగస్టు 2 మనంన్యూస్ :** మండల పరిధిలోని కురబవాండ్లపల్లి గ్రామం నందు ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిని సూచిస్తూ ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ బోర్డును తొలగించిన సమస్యపై వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాలతో, పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప,, కియా ఎస్ఐ రాజేష్ రెవెన్యూ అధికారులు తిరిగి అదే ప్రాంతంలో ఆ బోర్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. వివరాల మేరకు ఆగస్టు 1వ తేదీ ఉదయం పెనుకొండ మండలంలోని కురుబవాండ్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి పోవు దారినిసూచిస్తూ ఏర్పాటు చేయబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే కొంతమంది వ్యక్తులు వీటిని తొలగిం చడం జరిగింది. దానికి సంబంధించి ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు మరియు ఎస్సీసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పెనుకొండ డిఎస్పి, కియా ఎస్సై ఎస్పీ దృష్టికి తీసుకెల్లాడంతో వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో పెనుకొండ డిఎస్పి ,కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ లు విచారణ చేపట్టి ఎస్సీ కుల సంఘాల నాయకులతో మాట్లాడి,జరిగినవిషయాన్నిపెనుకొండతాసిల్దార్దృష్టికితీసుకెళ్లారు. అనంతరం ఎస్సై తాసిల్దార్ కలసి సంఘటనా స్థలానికి చేరుకొని, అక్కడే గ్రామ ప్రజలతో చర్చించిమీకున్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హామీ మేరకు శనివారం ఉదయం తిరిగి స్థానిక కియా ఎస్ఐ , స్థానిక పెనుకొండ తహశీల్దార్, పెనుకొండ ఎంపీడీవో కురుబవాండ్లపల్లి గ్రామానికి వెళ్ళి స్థానిక సర్పంచి మరియు గ్రామ పెద్దలతో మాట్లాడి రెవెన్యూ రికార్డులను పరిశీలించి గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సంఘటన జరిగిన 24 గంటల లోపల సామరస్యపూర్వకంగా తిరిగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ బోర్డును యధా స్థానంలో ఏర్పాటు చేయించారు. గ్రామంలోనిఎస్సీకాలనీవాసులతోపాటు కుల సంఘాల నాయకులు పోలీసులు తీసుకున్న చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.